


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 354

గురువారం | 16 అక్టోబర్ 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వయుజ మాసం బహుళ పక్షం దశమి మ.1.40 వరకు, ఆశ్లేష సా.4.31 వరకు, వర్జ్యం ఉ.4.37 నుంచి 7.01 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.52 నుంచి 10.39 వరకు తిరిగి మ.2.37 నుంచి 3.25 వరకు




# ఏపీకి పెట్టుబడుల ప్రవాహం

- భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు
- రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ

6 లో

## నవంబరు నుంచి

# క్షేత్రస్థాయిలో తనిఖీలు

- ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం
- పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తాం
- ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం చంద్రబాబు

ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



2 లో




# లాభాల్లో స్టాక్ మార్కెట్

- సెన్సెక్స్ 590 పాయింట్లకు 170 పాయింట్ల మేర పెరిగిన నిఫ్టీ
- డాలరుతో పోలిస్తే88.10కి చేరిన రూపాయి మారకం విలువ

వివరాలు-5లో

## ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు

# కేటాయించండి

- కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలు

2 లో



6 లో

# జంగిల్ రాజ్ పాలన సాగించిన ఘనులు

- నేటి యువతకు ఆ తరహా పాలన తెలియదు
- ఎన్డీఏ కూటమి, బిహార్ రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా ఉన్నారు
- సుపరిపాలన అందించే ప్రభుత్వం ఏర్పడుతుంది
- బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయమే లక్ష్యం
- బీజేపీ కార్యకర్తలకు పనిచేయాలని మోదీ పిలుపు
- నమో యాప్ ద్వారా బిహార్ బీజేపీ కార్యకర్తలతో మాట్లాడిన ప్రధాని.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఏపీ నెం.1 గా ఉండాలనేదే

# కూటమి లక్ష్యం

- మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం
- గూగుల్‌తో పాటు డీలర్ షిప్‌లు కూడా ముఖ్యమే
- గతంలో కూల్చేందుకు బుల్డోజర్లు, ఇప్పుడు మాత్రం అభివృద్ధి కోసం!
- మంగళగిరిలో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని ప్రారంభించిన మంత్రి లోకేష్



2 లో

## జర్నలిస్టుల సంక్షేమానికి

# అత్యంత ప్రాధాన్యత



వివరాలు-2లో

- త్వరలో అక్రిడిటేషన్ పాలసీ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు.

## చిత్తడి నేలల సంరక్షణతో పర్యాటక

# అభివృద్ధికి శ్రీకారం

- ఒకేసారి 16 చిత్తడి నేలల గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం
- సోంపేట చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్
- వీరాపురం, పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు
- కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు
- స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ వెల్లడి



2 లో

## ధాన్యం దిగుబడిలో

# తెలంగాణ ఆల్ టైం రికార్డ్

- 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి
- రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో అత్యధిక దిగుబడి
- ధాన్యం దిగుబడి లోనే కాదు కొనుగోలులోను రికార్డే
- ధాన్యం కొనుగోలుకూ 23 వేల కోట్లు
- కొనుగోలు ప్రక్రియ నమోదు అయిన 48 గంటలలో చెల్లింపులు
- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్



2 లో

## 18న జరిగే రాష్ట్ర బంద్‌కు

# కుల, ఉద్యోగ సంఘాలు మద్దతు



2 లో

- రాష్ట్ర బంద్‌కు తెలంగాణ ప్రజలు సహకరించాలి
- రాష్ట్ర బంద్ ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపుకు మద్దతు కూడగడుతాం
- రాష్ట్ర బంద్ ద్వారా గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీల సెగ పుట్టిస్తాం
- బీసీ కుల సంఘాలు ఉద్యోగ సంఘాల సమావేశంలో ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్‌ల వెల్లడి

ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరిగే రాష్ట్ర బంద్‌లో సబ్బండ కులాలు పాల్గొని చరిత్ర సృష్టించాలని బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్‌లు పిలుపునిచ్చారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు

# అరుదైన గౌరవం

- "ఆస్ట్రేలియా - తెలంగాణ" మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం
- ఆస్ బయోటిక్ 2025 కాన్ఫరెన్స్‌లో కీలకోపన్యాసం చేసే అవకాశం



2 లో

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా-పసిఫిక్' ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే "ఇంటర్నేషనల్ ఆస్ బయోటిక్ 2025 కాన్ఫరెన్స్ "లో కీలకోపన్యాసం చేసే అవకాశం లభించింది.

# నవంబరు నుంచి క్షేత్రస్థాయిలో తనిఖీలు

● ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం ● పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తాం
● ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం చంద్రబాబు





అమరావతి, అక్టోబరు15: ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ వివరాలను సీఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జీఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సీఎం సూచించారు. లివన్ గవర్నమెంట్ - వన్ సిటిజన్ విధానంతో ప్రభుత్వ సేవలులి వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని సీఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సీఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు. దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సీఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సీఎం సూచించారు. లిసాంకేతికతతోనే రాజకీయ కుట్రలు బట్టబయలులి రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ..ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. పీపీపీ ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని.. సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

# చిత్తడి నేలల సంరక్షణతో పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

● ఒకేసారి 16 చిత్తడి నేలల గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం ● సోంపేట చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్
● వీరాపురం, పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు ● కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు
● స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 'చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరం. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టామ'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 16 చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు. మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించాను

చిత్తడి నేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫై చేయబోతున్నాం. దక్షిణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది.

పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం.

రాష్ట్రంలోనే అతిపెద్ది చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో 'కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాలి" అని చెప్పారు.

ఈ సమావేశంలో సీసీఎల్ఏ శ్రీమతి జయలక్ష్మి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, ప్రముఖ శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

● త్వరలో అక్రిడిటేషన్ పాలసీ ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్వో మల్సూర్‌తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు.వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

# ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్

● 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ● రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో అత్యదిక దిగుబడి
● ధాన్యం దిగుబడిలోనే కాదు కొనుగోలులోను రికార్డే ● ధాన్యం కొనుగోలుకు 23 వేల కోట్లు
● కొనుగోలు ప్రక్రియ నమోదు అయిన 48 గంటలలో చెల్లింపులు ● పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్ సృష్టించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాశ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. యావత్ భారతదేశంలోని 29 రాష్ట్రాలలో,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇంతటి దిగుబడి రాలేదని ఆయన అన్నారు. వ్యవసాయం పట్ల రైతాంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోటే ఇంతటి ఉత్పత్తి సాధ్యపడిందని ఆయన చెప్పారు.వానాకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పై బుధవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,వ్యవసాయ శాఖా కార్యదర్శి సురేంద్ర మోహన్, రవాణాశాఖా కమిషనర్ రఘునందన్ రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సునిశితమైన అంశమని,కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా చూడాలని సూచించారు.148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో వ్యవసాయ చరిత్రలోనే రికార్డ్ నమోదు చేసుకోవడమే కాకుండా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం కుడా సరికొత్త రికార్డ్ అవుతుందని ఆయన చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విదంగా భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు ప్రక్రియ చెపట్టినందున విజయవంతం చేయడంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. 22 వేల నుండి 23 వేల కోట్లను వెచ్చించి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.అందులో 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు,40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకాలు కొనుగోలు చేయనున్నట్టు ఆయన వెల్లడించారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

● "ఆస్ట్రేలియా - తెలంగాణ" మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం
● ఆస్ బయోటిక్ 2025 కాన్ఫరెన్స్ లో కీలకోపన్యాసం చేసే అవకాశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా-పసిఫిక్' ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే "ఇంటర్నేషనల్ ఆస్ బయోటిక్ 2025 కాన్ఫరెన్స్ "లో కీలకోపన్యాసం చేసే అవకాశం లభించింది. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ " ఆస్ బయోటిక్ ", విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో జరగనున్న ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో భారత్ నుంచి ప్రసంగించే అవకాశం ఆయనకు మాత్రమే దక్కింది. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలపై ఆయన ప్రసంగించనున్నారు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ బుధవారం మంత్రి శ్రీధర్ బాబును ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గ నిర్దేశంలో "గ్లోబల్ ఫార్మా, బయో టెక్నాలజీ, మెడ్‌టెక్" ఆవిష్కరణ హబ్ గా తెలంగాణ ను తీర్చి దిద్దేందుకు మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. "ఆస్ట్రేలియా - తెలంగాణ" మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు చొరవ చూపాలని కోరారు. "ఈ ఆహ్వానం లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ సాధించిన పురోగతికి అంతర్జాతీయ స్థాయిలో దక్కిన గౌరవం. ప్రపంచవ్యాప్తంగా ఏడు అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్‌లలో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది.

## 18న జరిగే రాష్ట్ర బంద్‌కు 130 కుల సంఘాలు, 30 బీసీ సంఘాలు, ఉద్యోగ సంఘాల మద్దతు

● రాష్ట్ర బంద్‌కు తెలంగాణ ప్రజలు సహకరించాలి ● రాష్ట్ర బంద్ ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపుకు మద్దతు కూడగడుతాం
● రాష్ట్ర బంద్ ద్వారా గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీల సెగ పుట్టిస్తాం ● బీసీ కుల సంఘాలు ఉద్యోగ సంఘాల సమావేశంలో ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ ల వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ రిజర్వేషన్ల న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరిగే రాష్ట్ర బంద్ లో సబ్బండ కులాలు పాల్గొని చరిత్ర సృష్టించాలని బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. నేడు హైదరాబాదులోని కాచిగూడ లో ఉన్న హోటల్ అభినంద్ గ్రాండ్ లో ఈనెల 18న చేపట్టబోయే రాష్ట్ర బంద్ కు మద్దతుగా 130 బీసీ కుల సంఘాలు 30 బీసీ సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన బీసీ రిజర్వేషన్లను తగ్గించడానికి అనేకమంది కుట్రలకు పాల్పడుతున్నారని ఇందుకు కోర్టులను వేదికలుగా చేసుకుంటున్నారని బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులను ఎండగట్టి తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు సాధన కోసం ఇబ్బందును చేపట్టడం జరుగుతుందని వారన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలకు రాజకీయ ప్రాతిథ్యం పెరుగుతుందని అంతిమంగా రాజ్యాధికారంలో బీసీలకు జనాభా దామషా ప్రకారం వాట దక్కుతుందన్నారు. బీసీల బందుకు రోజురోజుకు ప్రజల నుండి మద్దతు పెరుగుతుందని సబండవర్గాలు కులాలు ఈ సమయంలో ఏకమై రాజకీయ పార్టీల పెద్దగా బందులో పాల్గొని బీసీల ఐక్యతను చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు తెలంగాణలోని ప్రజలు వ్యాపారులు విద్యాసంస్థలు పెట్రోల్ బంక్ యజమాన్యాలు, ఆర్టీసీ, రవణ వ్యవస్థ బందు రోజు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు రాష్ట్ర బంద్ నిర్వహించడం ద్వారా బీసీ డిమాండ్లు దేశవ్యాప్తంగా వినిపించ గలుగుతామని, గల్లీ నుండి ఢిల్లీ దాకా సెగ పుట్టించడానికి ఇబ్బందు నిర్వహిస్తున్నామని వారు ప్రకటించారు. పి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ జేఏసీ వైస్‌లి లిచైర్మన్ విజిఆర్ నారగోని, కో చైర్మన్‌లి లిదాసు సురేష్, కోఆర్డినేటర్ గుజ్జా కృష్ణలి, సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం,లికుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కనకలలి లిశ్యాం కుర్మా, ఏం చంద్రశేఖర్ గౌడ్ శేఖర్ సగర, ధీటి మల్లయ్య, మహేష్ యాదవ్, హౌలా చంద్రశేఖర్ జగన్నాథం, జ్ఞానేశ్వర్, గుజ్జ సత్యం, రామకోటి, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, వరికుప్పల మధు, వెంకటేష్ గౌడ్, పానుగంటి విజయ్, నరసింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నెం.1 గా ఉండాలనేదే

# కూటమి లక్ష్యం

● మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం
● గూగుల్‌తో పాటు డీలర్ షిప్‌లు కూడా ముఖ్యమే ● గతంలో కూల్చేందుకు బుల్డోజర్లు, ఇప్పుడు మాత్రం అభివృద్ధి కోసం!
● మంగళగిరిలో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



మంగళగిరి: అన్ని రంగాల్లో ఏపీ నెం.గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్ కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకువచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్ ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స కవేటర్స్ ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్లు అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసే వారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎకో సిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చా. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయా, నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నా. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను. లిమంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాంలి 2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని నన్ను చాలా మంది కోరారు. అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పా. 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరా. ఏకంగా నన్ను 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి నన్ను శాసనసభకు పంపించారు. ఈ రోజు సీఎం గారు, డిప్యూటీ సీఎం గారు, సహచర మంత్రులను కలిసి మంగళగిరి పని అంటే కాదు అని చెప్పేవారే లేరు. ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఇది బుల్డోజర్ ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నాం. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ను మంగళగిరిలో ఏర్పాటుచేస్తాం. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తాను. గూగుల్ ఎంత ముఖ్యమో డీలర్ షిప్ కూడా నాకు అంతే ముఖ్యం. లిగూగుల్ తో పాటు డీలర్ షిప్ లు కూడా ముఖ్యమేలి డీలర్ షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబు గారిని చూసే నేను ఇది నేర్చుకున్నా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్ షిప్ ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకో సిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్ షిప్ లను కూడా మంగళగిరి ఏర్పాటుచేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నా. లక్ష్మీ గ్రూప్ ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను. లిదేశంలోనే మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాంలి మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటా. దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1 అభివృద్ధి చేస్తాం. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తాం. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నాను. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉంది. అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే మా లక్ష్యం అని అన్నారు. అనంతరం ఎక్స్ కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె.జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె.వెంకట శివరామకృష్ణ తదితరులు

## ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు కేటాయించండి

● కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కోరిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
● ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్లోబల్ డెస్టినేషన్ సెంటర్ లుగా తిరుపతి, విశాఖల అభివృద్ధితో పాటు త్వరలోనే ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు వచ్చే అవకాశముందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో రెండవ రోజు జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఏపీ ప్రతిపాదనలు వెల్లడించారు. ప్రధానంగా తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థించారు. ఇందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత పర్యాటక భవన్ తెలంగాణలోనే ఉండిపోయిందని ఈ క్రమంలో ఏపీకి మంజూరు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్ కు త్వరితగతిన ఆమోదం తెలిపితే తగిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా పర్యాటకులకు అవసరమయ్యే సమాచారం లభించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలు కురిపించారు. కాన్ఫరెన్స్ లో మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇప్పటికే వివిధ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య సహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.



"మీ కలలు నిజం కావాలంటే ముందు మీరు కలలు కనాలి."
- ఎ. పి. జె. అబ్దుల్ కలాం



"కత్తి ఒక ఆయుధం. కానీ ప్రేమ మరియు జ్ఞానంతో, కత్తి కూడా శాంతిని తీసుకురాగలదు."
-కల్కి కృష్ణమూర్తి



"ప్రేమ ఒక తిరిగే తలుపు అయింది... ఒకటి బయటకు వెళ్ళినప్పుడు, మరొకటి లోపలికి వచ్చింది."
-కమల దాస్



# రేపే హ్యామ్ రోడ్లకు టెండర్లు

● ఏర్పాట్లు పూర్తి చేసిన తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ ● హ్యామ్ ప్రాజెక్టుతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం : మంత్రి సీతక్క
● హ్యామ్‌తో పూర్తిగా మారనున్న గ్రామీణ రహదారుల రూపురేఖలు ● మొదటి దశలో 7,449 కి.మీ రహదారుల నిర్మాణం
● శుక్రవారం నాడు టెండర్ల ప్రక్రియ ప్రారంభం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హ్యామ్) ప్రాజెక్టు అమలుతో గ్రామీణ రహదారి సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని, దాంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఈ హ్యామ్ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి కోసం చేపట్టిన అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమం అని ఆమె పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా గ్రామీణ రహదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, రవాణా సౌకర్యాలు విస్తృతంగా మెరుగుపడతాయని తెలిపారు. హ్యామ్ ప్రాజెక్టుల కోసం టెండర్ నోటిఫికేషన్ ఈ శుక్రవారం విడుదల కానుందని, టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఫేజ్%-×% లో 17 ప్యాకేజీల కింద, 96 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 2,162 రహదారులు (7,449.50 కిలోమీటర్ల పొడవుతో) నిర్మించనున్నామని తెలిపారు. హ్యామ్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ గ్రామీణ రహదారులు కొత్త దశలోకి ప్రవేశిస్తాయని, జాతీయ, అంతర్జాతీయ రహదారి నిర్మాణ సంస్థలు ఈ ప్రాజెక్టు టెండర్లలో పాల్గొనాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ నుండి మండల కేంద్రం, మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం, జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర కేంద్రం వరకు రహదారి కనెక్టివిటీని పెంచేందుకు హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ పద్ధతిలో నిర్మాణం, అప్‌గ్రేడేషన్, నిర్వహణ చేపట్టేందుకు సంకల్పించింది. ఈ విధానంలో ఈ ప్రాజెక్ట్ వ్యయానికి 40% ప్రభుత్వమే నిర్మాణ దశలో చెల్లిస్తుంది, మిగిలిన 60% మొత్తాన్ని కాంట్రాక్టర్లు బ్యాంకుల ద్వారా సమీకరిస్తారు. రహదారుల నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యత కూడా కాంట్రాక్టర్లదే అవుతుంది. ఈ ప్రాజెక్టును మూడు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫేజ్ కోసం టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ స్టడీని పూర్తి చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, ఎంపీల ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రతిపాదిత పనులను పంచాయతీ రాజ్ ఇంజనీర్లు ఎంపిక చేశారు. కేబినెట్ ఇప్పటికే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ప్రతిపాదనలు ఆమోదించింది.

ప్రభుత్వం 17 ప్యాకేజీలుగా %ూ=% ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటు సర్కిళ్ల వారీగా పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ప్రాజెక్ట్ యొక్క మొత్తం అంచనా వ్యయం రూ. 6,294.81 కోట్లుగా ఉంది. దీనికి సంబంధించి ఆర్థిక అనుమతి మంజూరైంది. దీంతో ఫేజ్ హ్యామ్ రోడ్ల టెండర్ల ప్రక్రియను ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతులిచ్చింది.

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు 17 ప్యాకేజీలకు సంబంధించిన టెండర్ ప్రక్రియను ఈ శుక్రవారం నుంచే ప్రారంభించేందుకు పంచాయతీరాజ్ ఇంజనీర్-ఇన్-చీఫ్ జోగా రెడ్డి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. అదే రోజున పేపర్ నోటీసు ద్వారా టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసి... టెండర్ ప్రక్రియ పూర్తైన వెంటనే పనులు ప్రారంభమయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తికి సీఎం రేవంత్ ప్రభృతుల నివాళి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ దశ దిన కర్మ స్మారక కార్యక్రమం బుధవారం హన్మకొండ, డిడీ కాలనీ, వీజేఆర్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వారి మాతృమూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఎమ్మెల్యే మాధవ రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వర్గీయ కాంతమ్మ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దొంతి మాధవ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి,తన ప్రగాఢ సానుభూతిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలియజేశారు. మంత్రి వెంట నివాళులు అర్పించిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ నేతలు,తదితరులు ఉన్నారు.

# సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆసుపత్రిని సందర్శించిన దత్తాత్రేయ

● సంస్థ పనితీరుకు ప్రశంసలు ● శస్త్రచికిత్స చేయించుకున్న రోగులకు పరామర్శ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ బుధవారం నాడు హైదరాబాద్ సనత్‌నగర్‌లో ఉన్న ఈఎస్ఐసీ వైద్య కళాశాల ఆసుపత్రిని సందర్శించి, విద్యార్థులు, ఫ్యాకల్టీ రోగులతో సంభాషించారు. ఈఎస్ఐసీ వైద్య కళాశాల డీన్ డాక్టర్ శిరీష్ కుమార్ జి. చవాన్ గారు ఈ సందర్భంగా కళాశాల మరియు ఆసుపత్రి యొక్క విజయాలు మరియు కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. బండారు దత్తాత్రేయ ఈఎస్ఐసీ వైద్య కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సంస్థ యొక్క పనితీరును ప్రశంసించారు. ముఖ్యంగా విద్యార్థులకు అందించబడుతున్న విద్యా ప్రమాణాలు మరియు బీమా చేయబడిన వ్యక్తులకు మరియు వారి ఆధారపడిన కుటుంబాలకు అందించబడుతున్న ఆరోగ్య సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. బండారు దత్తాత్రేయ గారు సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం ఆయుష్ %ఽ% యోగా సేవలను కొనసాగించాలని మరియు విద్యార్థులలో ప్రధాన విలువలను పెంపొందించేందుకు ప్రముఖ వ్యక్తుల ద్వారా అతిథి ఉపన్యాసాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆ తర్వాత, బండారు దత్తాత్రేయ ఈఎస్ఐసీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించి, "అవేక్ క్రానియోటమీ" శస్త్రచికిత్స చేయించుకున్న రోగి బాలమణితో సంభాషించారు. అవేక్ క్రానియోటమీ అనేది రోగి మెలకువలో ఉన్నప్పుడు నిర్వహించే న్యూరోసర్జికల్ ప్రక్రియ, ఇది మాటలు మరియు కదలిక వంటి కీలక మెదడు విధులను పరిరక్షించడానికి ఉపయోగపడుతుంది. ఈ శస్త్రచికిత్సలో రోగి సహకరించడం ద్వారా మెదడు విధులను మ్యాప్ చేయడానికి సహాయపడుతుంది, ఇది న్యూరాలజికల్ లోపాలను తగ్గించి గరిష్ట సురక్షిత తొలగింపును సాధ్యం చేస్తుంది.బండారు దత్తాత్రేయ గారు డయాలసిస్ యూనిట్, న్యూరోసర్జరీ విభాగం, కాథ్ ల్యాబ్ మరియు ఆపరేషన్ థియేటర్ల వంటి ముఖ్య సౌకర్యాలను పరిశీలించారు.



రోగులు మరియు వారి సహాయకులతో సంభాషించి, వారికి అందించబడుతున్న చికిత్స మరియు సేవల గురించి విచారించారు. శ్రీ బండారు దత్తాత్రేయ గారు నాణ్యమైన విద్య మరియు సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందించినందుకు ఫ్యాకల్టీ మరియు వైద్యులను ప్రశంసించారు.

## రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలను చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ కలెక్టర్ ల నుంచి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి పొందిన 13 మంది అధికారులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. సాదాబైనామాల దరఖాస్తుల పరిష్కారానికి భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను రూపొందించడం జరిగిందని దీనికి అనుగుణంగా సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గత ప్రభుత్వంలో సాదా బైనామాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారుకానీ 2020 ఆర్వోఆర్ చట్టంలో పరిష్కారం చూపించలేదని ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కొంత మంది హై కోర్టును ఆశ్రయించగా స్టే విధించిందని దీనిపై ఇటీవల కోర్టు స్టేను తొలగించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటుందని రెవెన్యూ విభాగంలో వీలైనంతవరకూ అన్ని కేడర్లలో పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. పదోన్నతులు పొందినవారు ప్రజలతో మమేకమై రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు.

# జిల్లా అధ్యక్షుడికే అధికారం

● పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి ● కొత్త విధానాన్ని అమలు చేయనున్న కాంగ్రెస్
● పార్టీ పదవుల్లో ఉండడం గొప్ప కాదు ● పదవుల్లో ఉన్న లీడర్ తమ బూత్‌లో గెలవాలి
● అప్పుడే ఆ లీడర్ యొక్క బలం నిరూపణ అవుతుంది ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి అధికారం ఇవ్వాలని కొత్త విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న ఏఐసీసీ పరిశీలకు రాలు జ్యోతి రాతోలే, చొప్పదండి ఎమ్మెల్యే సత్యంతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పదవులు స్ట్రాంగ్ గా ఉండాలంటే పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పదవుల్లో ఉండడం గొప్ప కాదు, కాంగ్రెస్ పదవుల్లో ఉన్న లీడర్ తమ బూతులో గెలవాలి, అప్పుడే ఆ లీడర్ యొక్క బలం నిరూపణ అవుతుందని అన్నారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపాలని కార్యకర్తలకు సూచించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి అధికారం ఇవ్వాలని కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. కాంగ్రెస్ పార్టీ పదవులు స్ట్రాంగ్ గా ఉండాలంటే పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలి. కాంగ్రెస్ పదవుల్లో ఉండడం గొప్ప కాదు కాంగ్రెస్ పదవుల్లో ఉన్న లీడర్ తమ బూతులో గెలవాలి. రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.




# బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ నామినేషన్ దాఖలు

కేటీఆర్, తలసాని, పద్మారావు గౌడ్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి సహా పలువురు హాజరు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ నామినేషన్ వేశారు. షేక్‌పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రావుల శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, దీదీప్య రావు, సమీనా యాస్మిన్‌తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.బీజేపీ నుంచి బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలుకాగా మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి మాజీ మంత్రి హరీష్ రావు సాదరంగా ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ సీనియర్ మహిళా నాయకులు కళావతి, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు బి. లక్ష్మి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకులు శైలజ, ఆర్కే లక్ష్మి ,అనురాధ, మంజుల, సత్యవతితో పాటు 200 వందల మంది బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గెలవాలని, ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలని మీరందరూ బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో గోపీనాథ్ గారు ఐదు సంవత్సరాల కోసం గెలిచారు. దురదృష్టవశాత్తు చనిపోయారు. ఆ కుటుంబాన్ని నిలబెట్టాలి. పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గోపీనాథ్ గారి సతీమణికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం జరిగింది.భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఃఖంలో ఉన్నారు.భర్తను కోల్పోయి దుఃఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా మాట్లాడటం దుర్మార్గం.కాంగ్రెస్ మంత్రులు తన దుఃఖాన్ని కూడా అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారు.విజ్ఞత మరచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.ప్రజలు విజ్ఞులు. ప్రజలు మంచి, చెడు ఆలోచిస్తారు.కాంగ్రెస్ ఏం చేసింది, బీజేపీ ఏం చేసింది అనేది ఒకసారి ఆలోచించాలి.తెలంగాణ విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ద్రోహం చేశాయి.కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి చేసేదొకటి.రాహుల్ గాంధీ మొహబ్బత్ కి దుకాణ్ అని అంటారు. మోడీ గారు సబ్ కా సాత్ సబ్కా వికాస్ అంటారు.కానీ జరుగుతున్నది ఏమిటి? హైడ్రా పేరిట పేదవారి ఇల్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ?పెద్దపెద్ద ఇల్లులు కూల కొట్టడం లేదు.కాంగ్రెస్ నాయకులు పట్నం మహేందర్ రెడ్డి ఇల్లు నీళ్లనే ఉంటది.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లు హైడ్రాలనే ఉంటది.ఎమ్మెల్యే గాంధీ గవర్నమెంట్ ల్యాండ్ కబ్జా పెట్టుకుని ఉంటాడు.పండుగ పూట ఆదివారం నాడు రాత్రి వచ్చి గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదికి తెచ్చిండు రేవంత్ రెడ్డి.రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని ఎందుకు ప్రశ్నించడం లేదు?పెద్దోళ్ల ఇల్లులు కూలగొట్టట్లేదు. పేదోళ్ల ఇల్లులు ఎందుకు కూల కొడుతున్నావ్ రేవంత్ రెడ్డి అని రాహుల్ గాంధీ ఎందుకు అడగడం లేదు.రాహుల్ గాంధీ బీహార్ లో ఓట్ చోరీ అంటున్నాడు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఓటు చోరీ చేస్తుంటే ఎందుకు మాట్లాడవు రాహుల్ గాంధీ?రేవంత్ రెడ్డిని ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా.జూబ్లీహిల్స్ లో భర్తను కోల్పోయిన సునీత గారిని ఒడగొట్టాలని 20 వేల దొంగ ఓట్లను కూడగట్టుకున్నారు.మహిళలకు నెలకు 2500 ఇస్తా అన్నారు. ప్రతి అక్కకు చెల్లెకు కాంగ్రెస్ పార్టీ 55,000 బాకీ పడింది.జూబ్లీహిల్స్ లో మహిళలకు ఒక్కొక్కరికి 55,000 ఇచ్చి ఓటు అడుగు రేవంత్ రెడ్డి.వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తా అన్నావ్ ఇవ్వకుండా మోసం చేశావు.ఒక అవ్వకు తాతకు 44,000 రేవంత్ రెడ్డి బాకీపడ్డాడు.రేవంత్ రెడ్డి చేసిందేముంది హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్ప.కేసీఆర్ ప్రతిబస్తీకి బస్తీ దవాఖాన పెట్టిండు. హైదరాబాదులో 350 బస్తీ దౌఖానాలు పెట్టిండు కేసీఆర్.కేసీఆర్ ఇచ్చిన బస్తీ దౌఖానాలో కనీసం మందులు లేని పరిస్థితి.డెలివరీకి పోతే కొండాపూర్ లో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టిండు కేసీఆర్.బతుకమ్మ చీరలు బందు. దళిత బంధు బందు. బీసీ బంధు బందు. మైనార్టీ బంధు బందు పెట్టిర్రు.కేసీఆర్ 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే ఇప్పుడు రేవంత్ రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నాడు.కేసీఆర్ గరీబోళ్లకి నీళ్లు ఫ్రీగా ఇచ్చిండు. నల్లా సమస్యలు పెరిగినాయి. పైనుంచి నల్లా బిల్లులు వసూలు.రేవంత్ రెడ్డిని ఓడిస్తేనే బుద్ధి వస్తుంది.ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని సోనియా గాంధీ రాహుల్ గాంధీతో చెప్పించిర్రు.సోనియా గాంధీ రాహుల్ గాంధీ పత్తాకు లేరు.పేదోళ్ల ఇల్లు కూలగొట్టినా నాకే ఓటేసిర్రు, 4000 పెన్షన్ ఇవ్వకపోయినా నాకే ఓటేసిర్రు, తులం బంగారం ఇవ్వకపోయినా నాకే ఓటేసిర్రు, మహిళలకు 2500 ఇయ్యక పోయినా నాకే ఓటేసిర్రని అనుకుంటాడు.చదువుకున్న పిల్లలని, అవ్వ తాతలని, నిరుద్యోగులను, మహిళలను మోసం చేసిండు రేవంత్ రెడ్డి.జూబ్లీహిల్స్ లో బీజేపీకి డిపాజిట్ వచ్చుడే కష్టం.భర్తను కోల్పోయిన ఆడబిడ్డను మీరందరూ దీవించాలి.బీజేపీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటారు.కానీ గోదావరి పుష్కరాలకు ఆంధ్రప్రదేశ్కు 100 కోట్లు ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారు.ఇది సబ్కా సాత్ సబ్కా వికాస్ అవుతుందా?తెలంగాణ నీటిని దోపిడి చేసే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర బీజేపీ మద్దతిస్తున్నది. అనుమతులు ఇస్తున్నది.తెలంగాణకు ఏమిస్తున్నారో బీజేపీ నాయకులు చెప్పాలి.

# విద్యార్థులకు అలర్ట్

తెలంగాణలో ముందుగానే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసారి కాస్త ముందుగానే ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ఏపీలో ఇంటర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభంకానున్నట్లు ప్రకటన వెలువడింది. ఇందుక సంబంధించిన టైం టేబుల్ కూడా అక్కడి ఇంటర్ బోర్డు తాజాగా విడుదల చేసింది. ఇక ఇదే పంథాలో తెలంగాణ ఇంటరో బోర్డు కూడా అడుగులు వేస్తుంది. తెలంగాణలో కూడా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు నుంచే ప్రారంభించనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం నివేదికను పంపింది. ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తే 2026 ఫిబ్రవరి 23 లేదా 25 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. ఈ మేరకు రెండు రకాల టైం టేబుళ్లను సర్కారుకు పంపారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగుతున్నందున ఆయన ఆమోదం తర్వాతనే ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించనున్నారు. మరోవైపు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై.. మార్చి 24వ తేదీతో ముగియనున్నాయి.

సరిగ్గా ఇదే తేదీల్లో తెలంగాణలోనూ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. లేదంటే ఒక రోజు అటుఇటుగా మొదలవుతాయి. అయితే ఏపీ కంటే ముందుగానే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు తెలంగాణలో పూర్తయ్యే అవకాశం ఉంది. గతంలో అంటే కరోనాకు ముందు ఫిబ్రవరి నెలాఖరులోనే పరీక్షలు మొదలయ్యేవి. కరోనా మహమ్మారి ప్రభావంతో ఇది కాస్తా మార్చికి మారింది. అప్పటి నుంచి మార్చిలోనే ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. అయితే ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు జరిగితే జేఈఈ మెయిన్, ఈఏపీసెట్, నీట్‌కు సన్నద్ధమయ్యే వారికి కాస్త వెసులుబాటు లభిస్తుంది. గత ఏడాది మార్చి 5న ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. మరోవైపు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమయ్యాయి. దాంతో ఇంటర్ పరీక్షలు రాసిన వారికి కేవలం 12 రోజులు మాత్రమే సన్నద్ధతకు లభించాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు.

# ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 13వరకు తెలంగాణ జాగృతి జనంబాట యాత్ర

● సామాజిక తెలంగాణ నినాదం కాదు.. మా విధానం ● జనంబాట పోస్టర్ ఆవిష్కరణలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
● ప్రజల వాయిస్ తెలుసుకునేందుకే ప్రజల్లోకి వెళ్తున్నాం ● దారులు వేరైనందుకే కేసీఆర్ ఫోటో లేకుండా జనంలోకి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సామాజిక తెలంగాణ నినాదం కాదు తమ విధానమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టతనిచ్చారు. ఈ నెల 25 నుంచి జాగృతి ఆధ్వర్యంలో జనం బాట కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వారిచ్చే సలహాలు, సూచనల ఆధారంగా తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. బుధవారం హైదరాబాద్ లోని బంజారాహిల్స్ జాగృతి కార్యాలయంలో "జనం బాట"పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ నెల 25 న నిజామాబాద్ జిల్లా నుంచి "జనం బాట" యాత్ర మొదలవుతుందని చెప్పారు. దాదాపు నాలుగు నెలల పాటు వారానికి నాలుగు రోజులు ప్రతి జిల్లాల్లో రెండు రోజుల పాటు అన్ని వర్గాలతో చర్చలు జరుపుతామన్నారు. ప్రజలే గురువులని ఆమె అన్నారు. పెద్ద పెద్ద నాయకులను ఓడించినా... సామాన్యులను అందలమెక్కించిన అది ప్రజలతోనే సాధ్యమని చెప్పారు. అలాంటి ప్రజల వద్దకే వెళ్లి తెలంగాణ వచ్చాక సాధించుకున్నదేమిటీ? ఇంకా ఏం చేయాల్సి ఉందన్నది వారినే అడుగుతానని అన్నారు. తాను తెలంగాణ సోయి, కన్ సర్న్ ను ఉన్న వ్యక్తినని తెలిపారు. అందుకే పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లడానని చెప్పారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మేలు జరగాలన్నదే తన బలమైన ఆకాంక్ష అని చెప్పారు. బీఆర్ఎస్ లో ఉండి కూడా తాను ఇదే విషయాన్ని చెప్పేదాన్ని అని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా సామాజిక తెలంగాణ సాధించేందుకే తాను జనం బాట పడుతున్నానని కవిత ఈ సందర్భంగా చెప్పారు.

**కేసీఆర్ ఫోటో లేకుండానే " జనం బాట "**

కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత జనం బాట కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారంటూ మీడియాలో ఇష్టం వచ్చినట్టు వార్తలు ప్రసారం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండా జనం బాట కార్యక్రమం జరుగబోతుందన్నది నిజమేనని.. అయితే అది ఆయనను అగౌరవపరిచే చర్య ఎంతమాత్రం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుండా తెలంగాణ లేదని ఆయన ఉద్యమ నాయకుడని చెప్పారు. అలాంటి వ్యక్తికి కూతురిగా పుట్టటం జన్మ జన్మలా అదృష్టమన్నారు. అయితే బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేశారని కవిత గుర్తు చేశారు. కేసీఆర్ గారు ఒక పార్టీ అధ్యక్షులుగా ఉన్నారని... అలాంటప్పుడు ఆయన ఫోటో తో జనం బాట పట్టటం నైతికంగా కరెక్ట్ కాదని అన్నారు. నైతికంగా కరెక్ట్ కాదని తెలిసినప్పుడు అలాంటి పని తాను చేయనని కవిత అన్నారు. తెలంగాణ జాగృతి మొదలు పెట్టినప్పుడు కేవలం జయశంకర్ సార్ ఫోటో మాత్రమే పెట్టమని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే జాగృతి లో కేసీఆర్ గారి ఫోటో పెట్టినట్లు చెప్పారు. జాగృతి, బీఆర్ఎస్ రెండు కేసీఆర్ గారికి రెండు కళ్ల మాదిరిగా ఉండేవని చెప్పారు. కేసీఆర్ అనే చెట్టు నీడలో ఉన్నన్ని రోజులు ఆ చెట్టును దుర్మార్గుల బారి నుంచి కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడినందుకే తనను కుట్ర చేసి పార్టీ నుంచి పంపిచారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నుంచి వైదొలిగిన తర్వాత చెట్టు పేరు చెప్పుకొని బతికే ఉద్దేశం తనకు లేదని తేల్చి చెప్పారు. తన దారి వేరైనప్పుడు ఆ దారిలో ధైర్యంగా వెళ్లాల్సి ఉంటుందన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత కూడా కేసీఆర్ గారి ఫోటో పెట్టుకుంటే బీఆర్ఎస్ సోషల్ మీడియానే ట్రోల్ చేస్తుందని కవిత అన్నారు. తన దారి తాను వెతుక్కుంటున్నానని ఆమె చెప్పారు.

**సామాజిక తెలంగాణ లక్ష్యం**

తనకు ప్రజలే గురువులని కవిత స్పష్టం చేశారు. మనం ఇప్పటికీ సామాజిక తెలంగాణ సాధించుకోవాల్సిన అవసరముందన్నారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధించుకున్నామని... సామాజిక తెలంగాణ సాధించుకోవాల్సిన అవసరముందని కవిత అన్నారు. బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఇప్పుడు అదే చెబుతున్నానన్నారు. సామాజిక తెలంగాణ అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలు మాత్రమే కాదని ఓసీల్లో పేదలు, మహిళలు, యువత ఇలా అందరు సామాజిక తెలంగాణ లో భాగమన్నారు. అందరికీ రావాల్సిన హక్కులు వచ్చే వరకు తమ పోరాటం ఉంటుందన్నారు.




సామాజిక తెలంగాణ ఒక నినాదం కాదు...అది మా విధాన పరమైన నిర్ణయమని కవిత స్పష్టం చేశారు. జాగృతి ఉన్నంత వరకు అన్ని వర్గాలకు మేలు కోసం కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. ఓ వైపు రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేస్తూనే ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు.

**జాతీయ పార్టీలు వైఫల్యం**

తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ లు పూర్తి వైఫల్యం చెందాయని కవిత అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే ఆ పార్టీ ప్రతిపక్షాలనే తిడుతూ కూర్చుందని విమర్శించారు. రాష్ట్రం మొత్తం అనిశ్చితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో యూరియ నుంచి పట్టణాల్లో అనేకానేక సమస్యలు నెలకొన్నాయని చెప్పారు. రాష్ట్రం మొత్తాన్ని సమస్యలు పట్టిపీడుస్తున్నాయన్నారు. ఇక బీజేపీ అయిన ఆదుకుంటుందని అనుకుంటే వాళ్లు రాష్ట్రానికి మరింత అన్యాయం చేసున్నారన్నారు. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే 8 కొత్తలు కూడా రాష్ట్రానికి ఇవ్వలేదన్నారు. బీసీ రిజర్వేషన్లను గవర్నర్, రాష్ట్రపతి వద్ద అమలు చేయించాల్సింది పోయి ప్రజలనే బెదిరించే విధంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, వివిధ విభాగాలు, జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
కుత్బుల్లాపూర్ సర్కిల్-25
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.21/DB/EE/Qutbullapur Circle/GHMC/2025-26, తేది: 15-10-2025
పని పేరు: ఛాఠ్ పూజకు ఏర్పాట్లు చేయడం. అంచనా వ్యయం రూ. లక్షలలో: 3.23 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 16-10-2025 మ॥ 1.00 గం॥లకు. బిడ్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 21-10-2025 మ॥ 1.00 గం॥లకు. టెండర్ ఆహ్వానించే అధికారి వివరాలు మొబైల్ నంబర్: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్, సెల్: 7337557259. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
తరుణ్ గార్గ్ తన నాయకత్వంలో 2019లో హ్యుండాయ్‌లో ప్రారంభించారు. ఆయన మొదటగా సేల్స్, సర్వీస్ మరియు మార్కెటింగ్ విభాగాలను నేతృత్వం వహించారు. ఆ తరువాత 2023లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ప్రమోషన్ పొందారు. హ్యుండాయ్‌లో చేరే ముందు, ఆయన మారుతి సుజుకి సంస్థలో వివిధ కీలక స్థానాల్లో పనిచేశారు. ఢిల్లీ టెక్నాలజికల్ యూనివర్సిటీ నుండి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా మరియు ఐఐఎమ్ లక్నో నుండి ఎంబీఏ పూర్తి చేసిన ఆయన, సాంకేతిక నైపుణ్యంతో పాటు వ్యూహాత్మక దృక్పథం కలిగిన నేతగా గుర్తింపు పొందారు.

## బంగారం-వెండి చక్కటి మిశ్రమం: కోటక్ కొత్త పథకం

కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ "కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్.ఓ.ఎఫ్.)" పేరుతో కొత్త పెట్టుబడి పథకాన్ని ప్రారంభించింది. ఇది బంగారం, వెండి రెండింటిలోని ఈటీఎఫ్‌లలో డైనమిక్ రీబాలెన్సింగ్ ద్వారా పెట్టుబడులను కేటాయించి, పన్ను-సమర్థమైన మార్గంలో విలువైన లోహాల్లో దీర్ఘకాలిక పెట్టుబడిని ప్రోత్సహిస్తుంది. ఈ పథకం 2025 అక్టోబర్ 6న ప్రారంభమై అక్టోబర్ 20న ముగుస్తుంది. మినిమమ్ ₹100 పెట్టుబడి ద్వారా ప్రారంభించవచ్చు. మార్కెట్ అస్థిరత సమయంలో బంగారం-వెండి హెడ్జ్ ఆస్తులుగా పనిచేసే సమయంలో, ఈ ఫండ్ అంచనా మరియు మానవ పక్షపాతం లేకుండా, క్వాంటిటేటివ్ మోడల్ ఆధారంగా పెట్టుబడి నిర్ణయాలు తీసుకుంటుంది. ఇది ఈక్విటీ, డెట్ వంటి సాంప్రదాయ పెట్టుబడులకు విభిన్నమైన ప్రత్యామ్నాయాన్ని ఇస్తుంది.

## పేటీఎం ట్రావెల్ దీపావళి ఆఫర్లు ప్రారంభం!




పేటీఎం ట్రావెల్ దీపావళి కార్నివల్ సేల్ ప్రారంభించింది. ఇందులో దేశీయ విమానాలపై 15% వరకు, అంతర్జాతీయ ఫ్లైట్లపై ఫ్లాట్ 10% డిస్కౌంట్, అలాగే బస్ బుకింగ్స్‌పై 20% వరకు తగ్గింపు అందిస్తోంది. ప్రయాణికులు ₹899కు పాస్‌డీవాళి కోడ్‌తో ట్రావెల్ పాస్ తీసుకొని మరిన్ని ప్రయాణాల్లో సేవింగ్స్ పొందవచ్చు. బ్యాంక్ ఆఫర్లలో భాగంగా టీబీబీ, ఆర్బీఎల్, ఎయు, ఇండస్‌ఇండ్, హెచ్ఎస్‌బిసి, పిఎన్‌బి కార్డ్‌దారులకు విమానాలపై ₹7,500 వరకు, బస్‌లపై ₹500 తగ్గింపు లభిస్తుంది. దీపావళికి ఇంటికి వెళ్లే వారి ప్రయాణం బడ్జెట్‌కు భారం కాకుండా ఉండేందుకు ఈ ఫెస్టివల్ సేల్ ఎంతో ఉపయుక్తంగా ఉంది.

## మోటోవోల్ట్ 2026 నాటికి 200 టచ్‌పాయింట్లు లక్ష్యం



మోటోవోల్ట్ మొబిలిటీ తన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విస్తరణలో భాగంగా 2026 మార్చి నాటికి 200 రిటైల్ టచ్‌పాయింట్ల నెట్‌వర్క్‌ను ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న 100 టచ్‌పాయింట్లను రెట్టింపు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఫ్లాగ్‌షిప్ ఎం7 స్కూటర్ 180 కిలోల బరువు మోయగల సామర్థ్యం, ఒక్క చార్జ్‌తో 166 కిలోమీటర్ల రేంజ్‌తో లాస్ట్ మైల్ డెలివరీ కోసం ప్రజాదరణ పొందుతోంది. జర్మనీకి చెందిన ఇరాకిట్ తో భాగస్వామ్యం ద్వారా మోటోవోల్ట్ జర్మన్ టెక్నాలజీతో దేశీయంగా తయారుచేసిన భాగాలను అభివృద్ధి చేస్తోంది. టైర్ 2, టైర్ 3 నగరాలపై దృష్టి సారించి, ఫైనాన్షియల్ భాగస్వాముల ద్వారా చిన్న వ్యాపారాలు, డెలివరీ భాగస్వాములకు ఈవీ యాక్సెస్‌ను మరింత అందుబాటులోకి తెస్తోంది.

## నవరాత్రి కాలంలో శాంసంగ్ అమ్మకాలలో రికార్డు సాధన




పెరిగిన వినియోగదారుల మనోభావాలు, ఆకర్షణీయ ఆఫర్లు, జీఎస్టీ తగ్గింపు వంటి అంశాలతో నవరాత్రి పండుగ సందర్భంగా శాంసంగ్ తన ప్రీమియం స్మార్ట్‌ఫోన్లు, టెలివిజన్లు, హోమ్ అప్లయన్స్‌ల అమ్మకాలలో రికార్డు స్థాయి వృద్ధిని సాధించింది. గెలాక్సీ %ఉ% ఫోల్డ్7, ఎస్25 సిరీస్, ఎస్24 మోడళ్లలోని గెలాక్సీ ఏఐ ఫీచర్లతో వినియోగదారుల ఆకర్షణ పెరిగి, రూ.30,000కి పైగా విలువ కలిగిన ఫోన్ల అమ్మకాలు గత సంవత్సరం కంటే కాంతో పోలిస్తే 1.4 రెట్లు పెరిగాయి. ప్రీమియం టెలివిజన్లు, ముఖ్యంగా నియో క్యూలెడ్ మరియు ఓఎల్ఈడీ మోడల్ల అమ్మకాలు రెండు రెట్లు పెరిగాయి. జీఎస్టీ తగ్గింపు, పొడిగించిన వారంటీ, అద్భుతమైన ఆఫర్ల కారణంగా ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, ఎయిర్ కండిషనర్ల అమ్మకాలు కూడా 30 శాతం మేర పెరిగాయి. శాంసంగ్ తయారు చేసిన బెస్పోక్ ఏఐ హోమ్ అప్లయన్స్‌లు 'ఈజీ, 'కేర్, 'సేవ్, 'సెక్యూర్' వంటి నాలుగు ప్రత్యేక ఫీచర్లతో వినియోగదారుల జీవనశైలిని మరింత సులభతరం చేస్తున్నాయి. దీపావళి వరకు ఈ అమ్మకాలు మరింత పెరుగుతాయని కంపెనీ ధీమా వ్యక్తం చేసింది.

## జీఈ ఏరోస్పేస్ పుణె యూనిట్‌కు 10 ఏళ్ల ఘనత




జీఈ ఏరోస్పేస్ పుణె తయారీ కేంద్రం దాని 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. గత దశాబ్దంలో, ఈ కేంద్రం కమర్షియల్ జెట్ ఇంజిన్ భాగాలను తయారు చేయడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు 5000 మందికి పైగా ప్రొడక్షన్ అసోసియేట్లను ట్రెయిన్ చేసి నైపుణ్య కలిగిన స్థానిక ప్రతిభను అభివృద్ధి చేసింది. ఎలిఫ్, లిఫ్, జీఈఎన్ఎక్స్, జీఈ9ఎక్స్ వంటి ఆధునిక ఇంజిన్‌లకు అవసరమైన భాగాలను ఈ కేంద్రం ఉత్పత్తి చేస్తోంది. జీఈ యొక్క 'ఫ్లైట్ డెక్' లీన్ ఆపరేటింగ్ మోడల్ ద్వారా ప్రాసెస్ సామర్థ్యం పెరిగి, వ్యర్థాలు తగ్గించి, సురక్షితతను మెరుగుపరచడంలో ఈ యూనిట్ ముందంజలో ఉంది. పుణె కేంద్రం తయారీకి మించి స్థానిక ఏరోస్పేస్ నైపుణ్య అభివృద్ధిలోనూ దోహదపడుతోంది. ప్రతి సంవత్సరం డిప్లొమా ఇంజనీర్లకు తరగతులు, ప్రాక్టికల్ శిక్షణ కలిపిన కోర్సులు అందించి, వారిని అర్హత గుణాలన్నింటితో ఏరోస్పేస్ తయారీకి సిద్ధం చేస్తోంది. 300 మందికిపైగా ఇంజనీర్లు ప్రస్తుతం ఈ కేంద్రంలో పనిచేస్తున్నారు. ఇది దేశవ్యాప్తంగా ఏవి రంగంలో పురోగతి సాధిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలోనూ పుణె యూనిట్ ముందంజలో ఉంది %-% ఇది ఐఎస్ఓ14001,ఐఎస్ఓ45001 ప్రమాణాలతో పనిచేస్తూ 30% విద్యుత్‌ను పునరుత్పత్తి శక్తి వనరుల ద్వారా పొందుతోంది.

## లెక్సస్ ఎల్ఎమ్ 350హెచ్ భారత మార్కెట్లో విడుదల



లెక్సస్ ఇండియా తన అద్భుతమైన అతి విలాసవంతమైన మోడల్ ఎల్ఎమ్ 350హెచ్ ను భారత మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఈ వాహనం అత్యుత్తమ సౌకర్యాలు, విశిష్టమైన డిజైన్, మరియు సైలెంట్ ప్రయాణ అనుభూతికి ప్రసిద్ధి చెందింది. భారతీయ ఖరీదైన వాహనాల అభిమానుల నుంచి ఇప్పటికే ఈ కారుకు గొప్ప స్పందన లభించడంతో, లెక్సస్ యొక్క విలాసవంతమైన ప్రయాణ విభాగాలపై నిబద్ధతను ఇది బలపరుస్తుంది. ఈ వాహనంలో ఇ20 ఇంధనానికి అనుకూలమైన ఇంజిన్, రియర్ కన్సోల్‌లో పవర్ స్లైడింగ్ డోర్ స్విచ్, ఆటో డిమ్మింగ్ మిర్రర్, రియర్ సీట్ హ్యాండిల్ ప్యానెల్ కొత్త టచ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. లెక్సస్ ఇండియా అధ్యక్షుడు హికారు ఇకెఉచి అభినందనలు తెలియజేస్తూ, ఇది భారతదేశంలో ప్రీమియం మొబిలిటీకి కొత్త ప్రమాణాలు ఏర్పరుస్తుందని తెలిపారు. లెక్సస్ ఎల్ఎమ్ 350హెచ్ డెలివరీలు ఈరోజు నుంచే ప్రారంభమయ్యాయి.

## బోస్ సౌండ్‌తో నాయిస్ మాస్టర్ బడ్స్ మ్యాక్స్ విడుదల




ప్రముఖ కనెక్టెడ్ లైఫ్‌స్టైల్ బ్రాండ్ నాయిస్, ప్రీమియం హెడ్‌ఫోన్స్ శ్రేణిలో తొలి ఓవర్-ఇయర్ హెడ్‌ఫోన్ మాస్టర్ బడ్స్ మ్యాక్స్ ను విడుదల చేసింది. బోస్ సౌండ్ టెక్నాలజీతో రూపొందించిన ఈ హెడ్‌ఫోన్స్, అత్యుత్తమ శ్రవణ అనుభవాన్ని అందిస్తాయి. డైనమిక్ ఈక్యూలో మొదటిసారి ప్రవేశపెట్టిన నాయిస్, అతి తక్కువ ధ్వని స్థాయిల వద్ద బాస్ మరియు వాకల్ నాణ్యతను పెంచుతుంది.
దీన్ని ఐఫోన్ బైనిక్‌లో ముందుగా ప్రదర్శించారు. ఈ హెడ్‌ఫోన్స్ 60 గంటల బ్యాటరీ బ్యాకప్, కేవలం 10 నిమిషాల చార్జింగ్‌తో 10 గంటల ప్లేబ్యాక్, 40 డెసిబెల్ వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సలేషన్, 5 మైక్రోఫోన్లు మరియు డ్యూయల్ డివైస్ పెయిరింగ్ వంటి ఫీచర్లను కలిగి ఉన్నాయి. ధర రూ. 9999గా నిర్ణయించబడిన ఈ హెడ్‌ఫోన్లు అక్టోబర్ 14 నుండి ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో విక్రయానికి అందుబాటులో ఉంటాయి. ప్రీ-బుకింగ్ ప్రస్తుతం gonoise.comలో ప్రారంభమైంది.



దేవుడు మంచిని కోరుకునే వ్యక్తుల నుండి మనల్ని కాపాడు."

-విక్రమ్ సేథ్



"నేను మళ్ళీ నిన్ను కలుస్తాను, ఎలా మరియు ఎక్కడ... నాకు తెలియదు."

-అమృత ప్రీతమ్



"నేను మళ్ళీ నిన్ను కలుస్తాను, ఎలా మరియు ఎక్కడ... నాకు తెలియదు."

-అమృత ప్రీతమ్

# జంగిల్ రాజ్ పాలన సాగించిన ఘనులు వాళ్లు

- నేటి యువత కు ఆ తరహా పాలన తెలియదు
- ఎన్డీఏ కూటమి, బిహార్ రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా ఉన్నారు
- సుపరిపాలన అందించే ప్రభుత్వం ఏర్పడుతుంది
- బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయమే లక్ష్యం
- బీజేపీ కార్యకర్తలకు పనిచేయాలని మోడీ పిలుపు

**నమో యాప్ ద్వారా బిహార్ బీజేపీ కార్యకర్తలతో మాట్లాడిన ప్రధాని**

బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయమే లక్ష్యంగా పనిచేయాలని ప్రధాని నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రం, నితీశ్ కుమార్ ప్రభుత్వాలు ప్రారంభించిన పథకాల గురించి ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా "ఎన్డీఏ కూటమి, బిహార్ రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా ఉంటే, సుపరిపాలన అందించే ప్రభుత్వం ఏర్పడుతుంది" అని ప్రధాని మోదీ ఓ నినాదాన్ని ఇచ్చారు. అలాగే విపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బిహార్లో జంగిల్ రాజ్ పాలనను ఇప్పటి యువత చూడలేదంటూ చెప్పుకొచ్చారు.
బుధవారం నమో యాప్ ద్వారా బిహార్ బీజేపీ కార్యకర్తలతో మాట్లాడిన ప్రధాని, పార్టీ విజయాన్ని నిర్ధరించడానికి ప్రతి బూత్ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాల గురించి ప్రతి కుటుంబానికి తెలియజేయాలని బూత్ లెవల్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.
"ప్రతి బూత్ బలంగా ఉన్నప్పుడే పార్టీ గెలుస్తుంది. వాస్తవానికి ప్రతి బూత్ లెవల్ బీజేపీ కార్యకర్త ఒక మోదీయే. అందుకే ప్రభుత్వ పథకాల గురించి నా తరఫున ప్రజలకు హామీ ఇవ్వండి. మీ ప్రాంతంలోని వారందరికీ వివిధ ప్రభుత్వ పథకాల గురించిన వీడియోలను షేర్ చేయండి" అని మోదీ తమ పార్టీ కార్యకర్తలకు సూచించారు.

**12 మందితో రెండో జాబితా**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే మొదటి జాబితా విడుదల చేసిన బీజేపీ, బుధవారం 12 మంది అభ్యర్థులతో రెండో లిస్టు విడుదల చేసింది. ఈసారి అలీనగర్ స్థానం నుంచి ప్రముఖ గాయని మైథిలి ఠాకూర్ను, బక్సర్ నియోజకవర్గం నుంచి మాజీ ఐపీఎస్ అధికారి ఆనంద్ మిశ్రాను బరిలోకి దింపింది.
243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీకి నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగుతుంది.



# మావోయిస్టు ప్రభావిత జిల్లాలు ఇక మూడే

- కేంద్ర హోంశాఖ ప్రకటన
- వామపక్ష తీవ్రవాదంపై కేంద్రం ఉక్కుపాదం
- క్రమంగా దిగివస్తున్న మావోయిస్టులు
- ఇప్పటికే పలువురు మావోలు లొంగుబాటు
- ఆయుధాలు త్యజించిన మరికొందరు



న్యూఢిల్లీ : మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్న కేంద్ర హోంమంత్రిత్వశాఖ తాజా కీలక వ్యాఖ్యలు చేసింది. మావోయిస్టు ప్రభావిత జిల్లాలు మూడు మాత్రమే ఉన్నాయని బుధవారం తెలిపింది. ఇప్పుడు ఛత్తీస్గఢ్లోని బీజాపూర్, సుక్మా, నారాయణ్పూర్ జిల్లాల్లో మాత్రమే వామపక్ష తీవ్రవాదం (ఎల్డబ్ల్యూఈ) ప్రభావం ఉందని హోంశాఖ పేర్కొంది.
"మావోయిస్ట్ రహిత భారత్ను నిర్మించాలనే మోదీ ప్రభుత్వ దార్శనికతకు గొప్ప ముందడుగు పడింది. మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య ఇప్పుడు 6 నుంచి 3కు తగ్గింది." – కేంద్ర హోంమంత్రిత్వశాఖ ప్రకటన

**అంతం చేస్తాం!**

మావోయిస్టులతో చర్చలు ఉండవని కేంద్ర హోంమంత్రి అమిత్షా ఇప్పటికే తేల్చిచెప్పారు. కనుక మావోయిస్టులు లొంగిపోవాలని సూచించారు. లేకుంటే 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఘాటుగా హెచ్చరించారు. దీనితో పోలీసులు మావోయిస్టుల ఏరివేత కొనసాగించారు.
"ఈ ఏడాది రికార్డు స్థాయిలో 312 ఎల్డబ్ల్యూఈ సభ్యులను అంతం చేశాం. అందులో సీపీఐ (మావోయిస్టు) జనరల్ సెక్రటరీ సహా 8 మంది ఇతర పొలిట్ బ్యూరో/ కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు. మరోవైపు 836 మంది ఎల్డబ్ల్యూఈ సభ్యులను అరెస్టు చేశాం" అని కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలిపింది.

**క్రమంగా లొంగిపోతున్న మావోయిస్టులు**

ఈ నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లోని మావోయిస్టులు క్రమంగా, పెద్ద సంఖ్యలో లొంగిపోతున్నారు. తాజాగా ఛత్తీస్గఢ్లోని సుక్మా, కాంకేర్ జిల్లాల్లో 77 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 42 మంది మహిళా కేడర్, ఇద్దరు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు ఉన్నారని అధికారులు తెలిపారు. సుక్మా జిల్లాలో లొంగిపోయిన 27 నక్సల్స్పై రూ.50లక్షల రివార్డు ఉండడం గమనార్హం. ఇప్పటి వరకు 1,639 మంది లొంగిపోయి ప్రధాన జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఒక పొలిట్ బ్యూరో సభ్యుడు, ఒక కేంద్ర కమిటీ సభ్యుడు కూడా ఉండడం గమనార్హం.

**మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ**

ఇక మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో మంగళవారం సీనియర్ మావోయిస్టు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతితో పాటు 60 మంది మావోయిస్టులు లొంగిపోయారు. తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఇది మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బేనని చెప్పవచ్చు. వాస్తవానికి మల్లోజుల వేణుగోపాల్రావు సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు ఈయన మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో చేరారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల వేణుగోపాల్ బహిరంగ లేఖలు రాస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్బ్యూరో నుంచి బయటకు వచ్చారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడిన ఆయనపై వందకు పైగా కేసులు ఉన్నాయి.
2013 నాటికి మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు 126 ఉండేవి. కానీ 2025 మార్చి నాటికి ఈ సంఖ్య 18 జిల్లాలకు తగ్గిపోయింది. తాజా ఈ మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 3కి పడిపోయింది' అని కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలిపింది.

# ఏపీకి పెట్టుబడుల ప్రవాహం

- ఏపీకి భారీ ప్రాజెక్టులను తీసుకు వస్తున్నట్లు ట్వీట్లు
- భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు
- రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోది పర్యటన ఏపీకి మరో వరాల మూటను సమకూర్చనున్నది. గూగుల్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం కారణంగా ఏపీలో పెట్టుబడుల ప్రవాహం పెరగనున్నది. దీనికితోడు ప్రత్యేక్షంగా కానీ, పరోక్షంగా కానీ 1.5 లక్షల నుంచి 1.9 లక్షల వరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే అవకాశాలు కలగనున్నాయి. గూగుల్ సంస్థ రాకతో దానికి అనుబంధంగా అనేక కంపెనీలు ఏర్పడే అవకాశాలు కనపడుతున్నాయి. ఉమ్మడి రాజధానిలో అప్పటి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు హైదరాబాద్ లో ప్రారంభించిన కంపెనీల కారణంగానే నేడు ప్రపంచ పటంలో దానికో ప్రత్యేక గుర్తింపు లభించింది. అదే తరహాలో గూగుల్ కారణంగా విశాఖ ప్రతిష్ట వినువీదుల్లో విహరించే అవకాశాలు లేకపోలేదు. శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ పర్యటనను ఏపీకి అనుకూలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మలుచుకున్నారు. శ్రీశైలాన్ని తిరుమల తరహాలు తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రతపాదనలు, అంచనాలు తయారు చేయించారు. వాటిని ప్రధానికి వివరిస్తూ నిధులు రాబట్టే ప్రయత్నంలో సీఎం ఉన్నారు. ఈ పర్యటనలోనే పొదుపు పండుగ వేడుకలను నిర్వహించనున్నారు.
జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. ఈ క్రమంలో ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం... సభకు భారీ ఏర్పాట్లు**

జీఎస్టీ 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. మండల స్థాయి మొదలుకుని జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణలపై కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. అలాగే వివిధ విద్యా సంస్థల్లో కూడా జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్దిని ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా... కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకు పైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు. సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదలుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా... అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈ సభకు వస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం**

ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అలాగే జీఎస్టీ సంస్కరణలపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారం రోజుల నుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ.. సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.
రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ. 13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ. 9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ. 1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. ఇక రూ. 2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

**అభివృద్ధి కార్యక్రమాల వివరాలివి:** విద్యుత్ ట్రాన్సమిషన్ వ్యవస్థకు %-% శంకుస్థాపన %-% రూ. 2886 కోట్లుఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ %-% శంకుస్థాపన - రూ. 4922 కోట్లుకొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ %-% శంకుస్థాపన - రూ. 493 కోట్లుపెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ %-% శంకుస్థాపన - రూ. 184 కోట్లుసబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి -శంకుస్థాపన - రూ. 964 కోట్లురేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు ప్రారంభం - రూ. 82 కోట్లు కడప - నెల్లూరు - చునియంపల్లి రోడ్లు ప్రారంభం %-% రూ. 286 కోట్లు. కనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం - రూ. 70 కోట్లు
గుడివాడ-నూజెండ్ల వద్ద 4-లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం %-% రూ. 98 కోట్లుకల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు రోడ్డు ప్రారంభం %-% రూ. 13 కోట్లుపీలేరు నుండి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం - రూ. 593 కోట్లునిమ్మకూరులోని %దీజూ%లో అడ్వాన్స్డ్ నైట్ విజన్ ప్రారంభం - రూ. 362 కోట్లుచిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం %-% రూ. 200 కోట్లు కొత్తవలస %-%కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం %-% రూ. 546 కోట్లుశ్రీకాకుళం- అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్లైన్ జాతికి అంకితం - రూ. 1730 కోట్లు

**ప్రధాని పర్యటన ఇలా..:**

ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుంటారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం ప్రధానమంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.



## మావోయిస్టు పార్టీకి మరో షాక్

**ఛత్తీస్ గఢ్ సీఎం ఎదుట లొంగిపోనున్న ఆశన్న**



ఛత్తీస్గఢ్ : మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిశారు. బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట లొంగిపోయారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే మావోయిస్టు పార్టీకి మరో షాక్ తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న.. దాదాపు 70 మంది సహచరులతో కలిసి గురువారం ఉదయం ఛత్తీస్గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ ఎందుట లొంగిపోనున్నట్టు సమాచారం.
ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప) మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్కు(ఆర్ఎస్యూ) నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులో అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి.

## 27 మంది మావోయిస్టుల లొంగుబాటు



చర్ల: ఛత్తీస్గఢ్లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్తో మావోయిస్టులు పెద్ద ఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు.
**బస్తర్లో...!** మావోయిస్టు కంచుకోట బస్తర్లో సైతం గడ్చిరోలి తరహ భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్చార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.

## 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర




న్యూఢిల్లీ : భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్యాన్' 2027 నాటికి సిద్ధం అవుతుందని ఇస్రో వెల్లడించింది. 2040 నాటికి సిబ్బందితో కూడిన చంద్రుడిపై తొలి యాత్ర చేపట్టాలని ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ తెలిపారు. అందుకు అనుగుణంగానే 2040 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఝార?ండ్ రాజధాని రాంచీలోని బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 35 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ**

అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడించారు. 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నామని తెలిపారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు.
"2040 నాటికి స్వదేశీ సిబ్బందితో చంద్రుడిపై మిషన్ పూర్తి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకాలు ఇచ్చారు. దీని ద్వారా మన పౌరులను చంద్రుడిపైకి దింపి సురక్షితంగా తిరిగి తీసుకురావాలి. మోదీ స్పష్టమైన రోడ్మ్యాప్తో అంతరిక్ష రంగానికి సంస్కరణలు ప్రవేశపెట్టారు. భారతీయ అంతరిక్ష కేంద్రం (%దీూూ%) 2035 నాటికి అందుబాటులోకి వస్తుంది. అంతరిక్షంలో ప్రారంభ మాడ్యూల్స్ 2027 నాటికి అందుబాటులోకి వస్తాయి. కొన్ని సంవత్సరాల క్రితం అంతరిక్ష రంగంలో కేవలం ఒకటి లేదా రెండు స్టార్టప్లు మాత్రమే ఉండేవి. కానీ, ఈరోజు ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై 300 కంటే ఎక్కువ మంది పనిచేస్తున్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయి. 35 సంవత్సరాల క్రితం కంప్యూటర్ విప్లవాన్ని ఎవరూ ఊహించనట్లుగా, అలాగే %ూ×%, రోబోటిక్స్ అంతరిక్ష పరిశోధన తదుపరి యుగాన్ని నిర్వచిస్తాయి"అని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్, అన్నారు.

**అంతరిక్షంలోని 9 విభాగాల్లో ప్రపంచంలోనే తొలి స్థానం**

సాంకేతిక, వ్యూహాత్మక ప్రాధాన్యాల ఆధారంగా అంతర్జాతీయ సహకారాన్ని భారత్ అంగీకరిస్తుందని తెలిపారు. సుమారు 34 వివిధ దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించిందని వెల్లడించారు. ఇప్పటికే చేపట్టిన ఆదిత్య ఎల్ 1 మిషన్ అంతరిక్ష వాతావరణంపై లోతైన అధ్యయనాన్ని, సౌర డేటాను అందించిందని వివరించారు. చంద్రుడిపై నీటిని కనిపెట్టడంతో పాటు దక్షిణ ధ్రువంపై ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా రికార్డ్ సాధించామని తెలిపారు. దాదాపు 9 విభాగాల్లో ప్రపంచంలోనే తొలి స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు.

# మీరు పాకిస్థాన్‌ను అమ్మేశారుగా..

**షరీఫ్ పై పాక్ ప్రధాని షెహబాజ్ విమర్శలు**

**ఇజ్రాయెల్- హమాస్ ల యుద్ధం ముగింపు ట్రంప్ చలువే**

**అమెరికా అధ్యక్షుడిని పొగడ్తలతో ముంచెత్తడంపై దేశ వ్యాప్తంగా విమర్శలు**



వాషింగ్టన్ : ఇజ్రాయెల్- హమాస్ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులోని షర్మ్-ఎల్- షేక్లో శాంతి ఒప్పందం జరిగిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. ట్రంప్ ను పొగడ్తలతో ముంచెత్తడంపై స్వదేశంలోనే పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ట్రంప్ చేతిలో కీలుబొమ్మలా మారి.. పాక్ను అమ్మేశారంటూ నెటిజన్లు షరీఫ్ను దుయ్యబట్టారు. అమెరికా అధ్యక్షుడిని షరీఫ్ అంతలా పొగడాల్సిన అవసరం ఏముందని..ఆయన చర్యలు విదేశాల్లో తమ దేశాన్ని అవమానపరిచినట్లు ఉన్నాయని పాక్ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పాక్కు చెందిన చరిత్రకారుడు అమర్ అలీ జాన్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. సమయం దొరికినప్పుడల్లా షరీఫ్ అనవసరంగా ట్రంప్ను ప్రశంసిస్తుండడం పాకిస్థానీయులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. ఇతర దేశాల పర్యటనకు వెళ్లినప్పుడల్లా షరీఫ్ ట్రంప్ దృష్టిలో పడడానికి ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటారని..వాటివల్ల ప్రపంచ దేశాల ముందు ఆయన చులకన అవుతారని ఓ నెటిజన్ విమర్శించారు. ఇటీవల ఈజిప్టులోని షర్మ్- షేక్లో జరిగిన శాంతి ఒప్పంద సమావేశంలో షరీఫ్ మాట్లాడుతూ..ట్రంప్పై పొగడ్తల వర్షం కురిపించారు. 'ఈ రోజు చరిత్రలో గొప్ప రోజులలో ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన అయ్యింది. ఆయన నిజంగా శాంతిని కోరుకునేవాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు' అని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్- పాక్ మధ్య జరిగిన ఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. నాలుగు రోజుల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందంతో జోక్యం చేసుకోకపోతే.. ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవి. ఏం జరిగిందో చెప్పేందుకు కూడా ఎవరూ మిగిలేవారు కాదంటూ వ్యాఖ్యానించారు.



మీ కలలు నిజం కావాలంటే ముందు మీరు కలలు కనాలి."

- ఎ. పి. జె. అబ్దుల్ కలాం



"కత్తి ఒక ఆయుధం. కానీ ప్రేమ మరియు జ్ఞానంతో, కత్తి కూడా శాంతిని తీసుకురాగలదు."

-కల్కి కృష్ణమూర్తి



"ప్రేమ ఒక తిరిగే తలుపు అయింది... ఒకటి బయటకు వెళ్ళినప్పుడు, మరొకటి లోపలికి వచ్చింది."

-కమల దాస్



# రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ



- నేడు రాష్ట్రంలో రూ. 13వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ప్రధాని మోడీ
- త్వరలో రాజధానిలో ఒకేసారి 12 బ్యాంకులకు శంఖుస్థాపన
- గూగుల్ డేటా సెంటర్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఏపీ
- ఉద్యోగ, ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పీఎం మోడీ, సీఎం చంద్రబాబులతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- వికేంద్రీకరణ విధానంలో అభివృద్ధికి ఏపీ ఓ నిర్వచనం
- డబులింజన్ సర్కార్ వల్ల ప్రయోజనాలేంటో ప్రజలు తెలుసుకుంటున్నారు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, అక్టోబర్ 15 డబులింజన్ సర్కారు కృషి ఫలితంగా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల సమిష్టి కృషి వల్లే రాష్ట్రంలో పెద్ద పెద్ద సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలో అతి పెద్ద డేటా సెంటర్ను ఏర్పాటు చేయడానికి గూగుల్ సంస్థ ముందుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం హర్షణీయమన్నారు. దీనివల్ల విశాఖపట్నం రూపురేఖలు మారిపోవడమే కాకుండా, ప్రపంచదేశాల దృష్టిని ఆంధ్రప్రదేశ్ ఆకర్షించగలిగిందన్నారు. విశాఖలో కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్)కు సంబంధించి అనేక పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. గూగుల్ సంస్థ విశాఖలో భారీ పెట్టుబడులు పెట్టడం వెనుక ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ల అలుపెరుగని కృషి దాగిఉందన్నారు. డబులింజన్ సర్కారు కృషితో విశాఖపట్నాన్ని ఫార్మా రాజధానిగా మార్చేలా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాని మోడీ రేపు(గురువారం) కర్నూలు పర్యటన సందర్భంగా రూ. 13, 000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. సి ఆర్ డిఏ పరిధిలో 12 వివిధ బ్యాంకుల కార్యాలయాల నిర్మాణానికి సంబంధించిన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేస్తారని మంత్రి తెలిపారు.

**వికేంద్రీకరణకనుగుణంగా అన్ని ప్రాంతాల అభివృద్ధి :** ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కేంద్రం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతం కూడా అభివృద్ధిలో వెనకడుగు వేయకుండా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఒకేరాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నదే కూటమి ప్రభుత్వ నినాదమన్నారు. ఇందులో భాగంగానే ప్రతి జిల్లాలోనూ పరిశ్రమలు ఏర్పాటయ్యేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అనంతపురం, కర్నూలు జిల్లాలో సిమెంటు ఫ్యాక్టరీలు, పంప్డ్ స్టోరేజీ పరిశ్రమలు వస్తున్నాయన్నారు. చిత్తూరు, కడప జిల్లాలను ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్ లు గా అభివృద్ధి చేస్తున్నామని, ఈ రంగానికి సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణాన్ని ఆ జిల్లాల్లో కల్పిస్తున్నామన్నారు. నెల్లూరు, తిరుపతి జిల్లాలోని శ్రీసిటీ గ్రేటర్ ఎకోసిస్టమ్ లో అనేక పెట్టుబడులు కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్నదని చెప్పారు. అమరావతి రాజధాని క్వాంటం టెక్నాలజీలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపును పొందిందని పేర్కొన్నారు. ఇలా అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం ద్వారా అభివృద్ధి వికేంద్రీకరణకు నిర్వచనం అంటే ఏంటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తోందని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

**పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాలని ప్రధాని మోడీని ఆహ్వానించాం :** దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఏపీలో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఉందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెద్ద సంస్థలకు ఇక్కడి వాతావరణం గురించి తెలియజేసి, పెట్టుబడులు పెద్ద ఎత్తున ఆకర్షించేలా నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నంలో భారీ ఎత్తున పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి మోదీని ప్రభుత్వం తరపున ఆహ్వానించారని తెలిపారు.

## ఉదయపూర్‌ను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి. అక్టోబర్ 14,15 తేదీల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరిగిన కాన్ఫరెన్స్ కు హాజరై, సమావేశం ముగిసిన అనంతరం ఉదయపూర్ లోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాలను మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా బోట్ లో వెళ్లి కృత్రిమ మంచినీటి సరస్సు లేక్ పిచోలా ను సందర్శించారు. అక్కడే ఉన్న జగ్ నివాస్, జగ్ మందిర్ లను దర్శించారు. అక్కడి కోట చారిత్రక వైభవాన్ని స్థానిక గైడ్స్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఉదయపూర్ మాన్సూన్ ప్యాలెస్ ను సందర్శించి కలియ తిరిగారు. అక్కడ చారిత్రక విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశంలోని అత్యంత అందమైన నగరాల్లో సరస్సుల నగరంగా పేరుగాంచిన ఉదయపూర్ ఒకటని కొనియాడారు. పెద్ద రాజభవనాలు, ప్రశాంతమైన సరస్సులు, చారిత్రక కోటలు ఇక్కడి వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ పర్యాటక పర్యటన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ లోని పర్యాటక ప్రాంతాల్లో ఇక్కడ అవలంబిస్తున్న విధానాలు అమలు చేస్తే బాగుంటుందనిపించింది అన్నారు.

# మహిళా బోగీలో మగాళ్ళను ఎలా అనుమతిస్తారు..?

- రైలు ప్రయాణీకురాలిపై అత్యాచార ఘటన బాధాకరం
- గుంటూరు-పెదకూరపాడు స్టేషన్ల మధ్య ఘటనపై స్పందించిన మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ
- రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ మహిళా ప్రయాణీకులకు మెరుగైన భద్రత కల్పించాలి
- గుంటూరు రైల్వే డీఆర్ఎం, విజయవాడ రైల్వే ఎస్పీలకు 'ఏపీ మహిళా కమిషన్' లేఖ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రైళ్ళల్లో మహిళలకు కేటాయించిన కోచ్ లలో మగాళ్ళను ఎలా అనుతిస్తారని ఏపీ మహిళా కమిషన్ డాక్టర్ రాయపాటి శైలజ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సంత్రగాచి స్పెషల్ రైలులో ప్రయాణిస్తున్న మహిళా ప్యాసింజర్ పై గుంటూరు, పెదకూరపాడు రైల్వే స్టేషన్ల మధ్య జరిగిన అత్యాచార ఘటనపై బుధవారం ఆమె స్పందించారు. ఘటన చాలా బాధాకరమన్నారు. ఈమేరకు ఘటన పూర్వాపరాలను గుంటూరు ఆర్పీఎఫ్ అధికారులతో మాట్లాడి చర్యలనిమిత్తం మహిళా కమిషన్ అధికారులను ఆమె ఆదేశించారు. దీంతో కార్యాలయ అధికారులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ తో ఫోన్ లో సంప్రదించగా.. ఓ మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో చెర్లపల్లి దాకా ప్రయాణించడానికి ఎక్కగా.. ట్రైన్ గుంటూరు స్టేషన్లో ఆగిన సమయంలో, 40 సంవత్సరాల వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి మహిళా కోచ్‌లోకి ప్రవేశించాడని.. ఆగంతకుడు మహిళను కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు అందిందన్నారు. బాధితురాలి వద్దనున్న నగదు (రూ.5600) మరియు మొబైల్ ను దోచుకున్నట్లు ..పెదకూరపాడు స్టేషన్ దగ్గర రైలులోంచి దూకి పరారైనట్లు బాధితురాలు ఫిర్యాదిచ్చినట్లు చెప్పారు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేసి, కేసును నడికుడి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడానికి పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టాయని.. బాధితురాలు చెబుతున్న ప్రకారం గుంటూరు, పెదకూరపాడు రైల్వేస్టేషన్ ల మధ్య మొబైల్ ట్రాక్ లోకేషన్లు, సీసీ పుటేజీలు, ఇతర సాంకేతికత ద్వారా నిందితుడ్ని పట్టుకునేందుకు చర్యలు చేపట్టామని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు చెప్పారు.డీఆర్ఎం, ఆర్పీఎఫ్ ఎస్పీలకు లేఖలు:తక్షణమే ఈ కేసుపై వేగవంతమైన దర్యాప్తును ప్రారంభించి నేరస్తుడిని అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులను కోరారు. ఈమేరకు గుంటూరు రైల్వేస్టేషన్ డివిజనల్ మేనేజర్ (డీఆర్ఎం)కు, విజయవాడ రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (ఎస్పీ), డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే



సెక్యూరిటీ ఫోర్స్, గుంటూరు వారికి మహిళా కమిషన్ ద్వారా బుధవారం లేఖలు పంపారు. మహిళా ప్రయాణికుల భద్రతను నిర్ధారించే చర్యలు వేగవంతం చేయాలన్నారు. మహిళా కంపార్ట్‌మెంట్‌లో మహిళా కానిస్టేబుళ్లను డ్యూటీకి నియమించాలని, మహిళల కోచ్ లలో ప్రయాణించడానికి ప్రయత్నించకుండా పురుషులను నిరోధించడానికి ఆర్పీఎఫ్ క్రమం తప్పకుండా డ్రైవ్‌లను నిర్వహించాలని కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కోరారు. రైళ్లలో ప్రయాణీకులకు సంబంధించిన భద్రతా లోపాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి చర్యలు చేపట్టాలన్నారు. ఒంటరి మహిళా ప్రయాణీకుల భద్రతపై మరింత నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. సంత్రగాచి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ లో జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు అనంతరం కమిషన్ కు నివేదిక పంపాలని లేఖలో ఆమె కోరారు.

# ట్రయల్ కోర్టుదే తుది నిర్ణయం

### చెవిరెడ్డి బెయిల్‌పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణంలో కీలక నిందితుడుగా ఆరోపణలు ఎదుర్కొంటూ విజయవాడ జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే వైసీపీ కీలక నాయకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటీషన్ పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేసుకున్నారు. టీషన్ పై బుధవారం విదారణ చేపట్టిన సుప్రీం కోర్టు చెవిరెడ్డి బెయిల్ పై క్లారిటీ ఇచ్చింది. లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిగిలిన నిందితులతో ఎలాంటి సంబంధం లేకుండా భాస్కర రెడ్డి బెయిల్ పై నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును సుప్రీం కోర్టు ఆదేశించింది. తనకు బెయిల్ మంజూరు చేయాలని ఇది వరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును చెవిరెడ్డి ఆశ్రయించారు. ఆ మేరకు పిటీషను దాఖలు చేశారు. దీనిపైన విచారణ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇదే మద్యం కుంభకోణం లో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సిట్టింగ్ వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి బెయిల్ పై తుది నిర్ణయం తీసుకునేంత వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న తక్కిన నిందితుల బెయిల్ పిటీషన్లపై నిర్ణయం తీసుకోవద్దని ట్రయల్ కోర్టును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇది వరకు ఆదేశాలు జారీ చేసింది. దీనిని చెవిరెడ్డి సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీం కోర్టులో పిటీషను దాఖలు చేశారు. దీనిపైన సుప్రీం కోర్టు బుధవారం విచారణ చేపట్టింది. విచారించి నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టుకు ఆదేశాలు జారీ చేసింది.

# వైసీపీ కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తెచ్చింది

- మంత్రి లోకేష్ కృషితోనే రాష్ట్రంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి
- అర్టిఫియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త యుగం
- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వైసీపీ తన ఐదేళ్ల పాలనలో కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్ ను తీసుకొచ్చిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ ఇన్నోవేషన్, అర్టిఫియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త యూగం మంగళవారం నుంచే ప్రారంభమైందన్నారు. . గూగుల్ రోజువారి అదాయం 1.07 ట్రిలియన్ డాలర్లు. అలాంటి సంస్థ ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తే దేశవ్యాప్తంగా ఏపీ ట్రెండింగ్ అయింది. జాబ్ మల్టీపుల్లర్స్ అనేది టెక్సాస్ భూమి వస్తే ప్రత్యేక్షంగా కానీ, పరోక్షంగా కానీ 1.5 లక్షల నుంచి 1.9 లక్షల వరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఆపరేషన్ దశలో వందల సంఖ్య శాశ్వత ఉద్యోగాలు వచ్చే పరిస్థితి. దాని చుట్టూ ఉండే హోటల్, రియల్ ఎస్టేట్, ట్రాన్స్పోర్ట్, ఫుడ్, సప్లై చైన్ రంగంలో వివిధ రకాల లాభాలు పొందతాయని చెప్పారు. .అదే విధంగా విశాఖలో గూగుల్ హాబ్ రావాటం వల్ల సమాతూల్యం అయిన అభివృద్ధి జరుగుతుందన్నారు. ఏపీలో గూగుల్ గేమ్ చేంజర్ గా మారబోతుందన్నారు. 1998లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైక్రోసాఫ్ట్ కంపెనీని తెచ్చినప్పుడు అ రోజు మైక్రోసాఫ్ట్ ఇచ్చిన ఉద్యోగాలు 20 నుంచి 25 మాత్రమే. కానీ, ఈ రోజు దేశంలో 25 వేల ఉద్యోగాలు ఇస్తుంటే... 10 వేల ఉద్యోగాలు హైదరాబాద్ మైక్రోస్టాప్ కంపెనీలో ఉద్యోగులు నేరుగా పని చేస్తున్నారు. హైదరాబాద్ మైక్రోస్టాప్ కంపెనీ వచ్చిన తరువాత అన్ని కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పుడు దాదాపు 1500 కంపెనీలు పెద్ద పెద్ద కంపెనీలు ఉన్నాయని చెప్పారు..మంత్రి నారా లోకేష్ 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని యువగళం పాదయాత్రలో చెప్పారు. అధికారంలోకి వచ్చిన అదే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ కృషితోనే రాష్ట్రంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని విమర్శస్తున్నారంటే అది విజ్ఞతకే వదిలేస్తున్నమన్నారు. ప్రకాశం జిల్లాలో



రిలయన్స్ ఇండస్ట్రీస్ కానీ, నెల్లూరులో బీపీసీఎల్ కానీ పెద్దఎత్తున్న పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు.. ప్రపంచవ్యాప్తంగా ఐటీ బాగోలేని పరిస్థితుల్లో మన రాష్ట్రానికి ఇన్ని కంపెనీలు తీసుకువచ్చినందుకు మంత్రి నారా లోకేష్ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు.. వైసీపీకి ఐటీ వింగ్ ఉంది.. దాంట్లో ఎవరైనా ఈ రాష్ట్రం కోసం... ఈ రాష్ట్రం హితం కోసం.. చర్చకు వస్తే సిద్ధం ఉన్నానని.. మీరు సిద్ధమా..?" అని అన్నారు.

## సెకండరీ హెల్త్ నూతన డైరెక్టర్‌గా చక్రధర్ బాబు బాధ్యతలు




ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, అక్టోబర్ 15 : ఆంధ్రప్రదేశ్ సెకండరీ హెల్త్ నూతన డైరెక్టర్ గా కె.వి.యన్. చక్రధర్ బాబు బుధవారం నాడు తాడేపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. విజిలెన్స్ అధికారి డాక్టర్ బిసికె నాయక్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కార్యాలయ సిబ్బంది నూతన డైరెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు చక్రధర్ బాబు మాట్లాడుతూ... సెకండరీ హెల్త్ లోని అన్ని జిల్లా, ప్రాంతీయ, కమ్యూనిటీ ఆసుపత్రుల్లో సేవల బలోపేతం, ఆధునిక సాంకేతికత వినియోగం, ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవల అందుబాటు, సేవల అమలు, వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించడం తన ప్రధాన ప్రాధాన్యాలుగా పేర్కొన్నారు.అలాగే, ప్రభుత్వ విధానాల అమలులో వైద్యసిబ్బంది చురుకైన భాగస్వామ్యం ద్వారా సెకండరీ హెల్త్ ఆసుపత్రులు మరింత సమర్థంగా సేవలందిచేలా చర్యలు చేరపడతానని ఆయన తెలిపారు.

## విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతా

- ఉపకార వేతనాల విడుదలకు వినతి
- కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విదేశీ విద్యా పథకం క్రింద అర్హులై ఉన్నత విద్య అభ్యసించేందుకు విదేశాలకు వెళ్ళిన కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి కులాలకు చెందిన విద్యార్ధినీ, విద్యార్థుల తల్లితండ్రులు బుధవారం తాడేపల్లి లోని కాపు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ని కలిసి తమ సమస్యను వివరించారు. ఆనంతరం చైర్మన్ తో వారు మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్య అభ్యశిస్తున్న అర్హులైన తమ పిల్లలకు విడుదల చేయవలిసిన విదేశీ విద్య ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని, తమ తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బకాయి నిధులను విడుదల చేయవలిసిందిగా చైర్మన్ ఆర్జీలను అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషీ చేస్తానన్నారు..

## బాల సరస్వతీదేవి మరణంపై బాలయ్య సంతాపం

- లైట్ మ్యూజిక్' గాయకురాలిగా పేరుగాంచారు
- 2 వేలకుపైగా పాటలు పాడి తెలుగు సినీ చరిత్రలో నిలిచారు
- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ప్రముఖ తెలుగు సినిమా గాయకురాలు, నటి రావు బాలసరస్వతి దేవీ(97) అకాల మరణం నన్ను తీవ్రంగా కలచివేసిందని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాల సరస్వతి దేవీ చిన్ననాటి నుండే కళారంగంలో ప్రవేశించి 1930ల నుండి 1960ల వరకు తెలుగు, తమిళ సినిమాల్లో గాయనిగా నటిగా మంచి పేరు తెచ్చుకున్నారు. తమిళ సినిమాల్లో భక్త కుచేల, బాలయోగిని,తుకారాం వంటి చిత్రాల్లో చిన్నప్పుడే నటించారు. తెలుగు సినిమాల్లో మొదటి ప్లేబ్యాక్ సింగర్గా భాగ్యలక్ష్మి చిత్రంలో "థిన్నే మీద సిన్నోడ" పాటకు స్వరం ఇచ్చి చరిత్ర సృష్టించారు. తెలుగులో షావుకారు, పిచ్చి పుల్లయ్య వంటి ఎన్నో చిత్రాలకు పాటలు పాడి తెలుగు ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. ఆల్ ఇండియా రేడియోలో మొదటి 'లైట్ మ్యూజిక్' గాయకురాలిగా ఆమె పేరు తెచ్చుకున్నారు.

# రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా టీడీపీ ప్రభుత్వం వైపే

- పార్టీ కోసం కష్టపడితే పదవులు వాటంత అవే వస్తాయి
- ఊపిరి ఉన్నంతవరకు చంద్రబాబు తోనే ఉంటాము
- ఉచిత విద్యుత్ 400 యూనిట్లకు పెంచేలా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతా
- టిడిపి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్

తిరుమల, మేజర్ న్యూస్, అక్టోబర్ 15: రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా తెలుగుదేశం ప్రభుత్వం వైపే ఉన్నారని రాష్ట్ర రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం తెలిపారు. బుధవారం తిరుపతిలోని సిపిఎం కార్యాలయంలో రాష్ట్ర టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం అధ్యక్షులు వైద్యం శాంతారాం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైద్యం శాంతారాం మాట్లాడుతూ రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా ఐక్యంగా పోరాడితే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. ఈసారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ లో నాయి బ్రాహ్మణులకు ఐదు మందికి చోటు కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మన నాయి బ్రాహ్మణ కులంలో ఎవరైనా కష్టంలో ఉంటే ఆదుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో కమ్యూనిటీ భవనాల కోసం కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపుతామన్నారు. సెలూన్ షాపులకు ఇప్పుడు ఇస్తున్న 200 యూనిట్లకు మించి మరో 200 యూనిట్లు కు పెంచేలా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. తనకు పదవి ఉన్నా లేకపోయినా మన కుల అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నిటిని ఇప్పటికే 90 శాతానికి పైగా నెరవేర్చిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తూ నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశమేనని చెప్పారు. దేవాలయాలలో పనిచేస్తున్న పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు 20000 నుండి 25 వేలకు పెంచిన ఘనత తో పాటు సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇప్పటివరకు ఇస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1200 దేవాలయాలలో నాయి బ్రాహ్మణులకు పాలక మండలి లలో చోటు కల్పించడం జరిగిందన్నారు. బ్రాహ్మణులకు ఇచ్చిన అన్య హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చేలా చూడటమే తన లక్ష్యం అని చెప్పారు. నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన చాలావరకు హామీలన్నిటిని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్




ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా ప్రత్యేక ధన్యవాదాలు చెప్పుకుంటున్నామని తెలిపారు. ఈనెల 18వ తేదీన నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం అయిన ధన్వంతరి జయంతిని విజయవాడలో ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్షవర్రవృత్తిదారుల సంఘం అధ్యక్షులు గంగులప్ప, వాసు, నటరాజ, హుస్సేన్, కళ్యాణకట్ట ఉద్యోగ సంఘం నేత ప్రసాద్ రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ హోదాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్ దేశానికే తలమానికం

- సీఎం చంద్రబాబు,మంత్రి లోకేశ్ కృషి, శ్రమతో విశాఖ నగరం డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతోంది
- 16 నెలల్లోనే విశాఖకు రూ. 6.50 లక్షల కోట్ల పెట్టుబడులు
- విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి, అక్టోబర్ 15 : కూటమి పాలనలో భారీ పెట్టుబడులు, దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖ నగరానికి క్యూ కడుతున్నాయని విశాఖ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ......విశాఖలో గూగుల్ డేటా సెంటర్ దేశానికే తలమానికం. ఈ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు వస్తాయి. సీఎం చంద్రబాబు,మంత్రి లోకేశ్ కృషి, శ్రమతో విశాఖ నగరం డేటా సెంటర్ హబ్ గా ఎదుగుతోంది. 16 నెలల్లోనే విశాఖకు రూ. 6.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.వైసీపీ హయాంలో ఐటీ కంపెనీలకు ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహాలు ఎగ్గొట్టారు. ఐబీఎం, హెచ్.ఎస్ బీసీ ఉంటే పెద్ద కంపెనీలను విశాఖ నుంచి జగన్ తరిమేశారు.ఐదేళ్లలో విశాఖ కేంద్రంగా యువతకు ఒప్పందాలు, భూ కేటాయింపులు పూర్తయిన సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయి. రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు పరిశ్రమ, క్యాప్టివ్ పోర్టులను అభివృద్ధి చేయనుంది. ఎన్టీపీసీ రూ.1.80 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేయనుంది. రాంబిల్లిలో న్యూక్లియర్ సబ్ మెరైన్ బేస్, భోగాపురం విమానాశ్రయం, మూలపేట పోర్టు, జీఎంఆర్ యూనివర్సిటీ, ఫార్మా పార్కు, స్టార్ హోటల్స్, మాస్టర్న్ రోడ్లు, ఫ్లైఓవర్లు, కోస్టల్ కారిడార్, రైల్వే జోన్, మెట్రో.. ఇలా వైవిధ్యమైన ప్రాజెక్టులతో విశాఖ ప్రగతి బహుముఖా లుగా విస్తరిస్తోంది. వైసీపీ హయాంలో ఈ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు వస్తాయి. సీఎం చంద్రబాబు,మంత్రి లోకేశ్ కృషి, శ్రమతో విశాఖ నగరం డేటా సెంటర్ హబ్ గా ఎదుగుతోంది. ఐదేళ్లలో విశాఖ కేంద్రంగా యువతకు భారీగా ఐటి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ శ్రమిస్తున్నారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజల కొనుగోలు శక్తి పెరగలేదు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రచారం కోసం నేడు ప్రధాని మోడీ కర్నూలు రానుండటంపై పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ఇది ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్ అన్నారు. గబ్బర్ సింగ్ ట్యాక్స్ (జీఎస్టీ ) పేరుతో 2017-18 నుంచి 2024-25 మధ్య 8 ఏళ్లలో దోపిడీ చేసింది రూ.55,44,897 కోట్లని, ఇప్పుడు 2. సంస్కరణల పేరుతో తగ్గించింది రూ.2.5 లక్షల కోట్లని షర్మిల గుర్తుచేశారు. ఇన్నాళ్లు ఎడాపెడ పన్నుల మోత మోగించి, సామాన్యుల నడ్డి విరిచిన మోడీ.. గోరంత ట్యాక్సులు తగ్గించి కొండంత చెప్పుకుంటున్నారన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందనేది పచ్చి అబద్ధమని షర్మిల ఆరోపించారు. ఆత్మనిర్భరత,నవశకం, నవతరం అనేది అంతా బూటకమన్నారు. ఉత్సవాల పేరిట సభలు నిర్వహించడం హాస్యాస్పదమని తెలిపారు. రేపటి కర్నూల్ సభకు 7వేల బస్సులట, 5 లక్షల మంది జనసమీకరణ చేస్తారట అంటూ సెటైర్లు వేశారు. ప్రజల సొమ్ముతో మోడీ సొంత భజన చేయడానికి కూటమి ప్రభుత్వానికి సిగ్గుండాలన్నారు. స్వల్పకాలిక



జీఎస్టీ పన్నుల సవరణతో ఏపీ ప్రజలకి తగ్గిన ట్యాక్సుల భారం రూ.8వేల కోట్లు మాత్రమేనన్నారు. ఇది ఎంతమాత్రం ప్రజలకు ఉపశమనం కాదన్నారు.





## ఆంధ్రప్రదేశ్ కు

# గేమ్ ఛేంజర్

### విశాఖలో గూగుల్ డేటా సెంటర్
### భారతావనిలో అత్యంత ప్రతిష్టాత్మకం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయానికి మంగళవారం నాంది పడింది.**
**ఢిల్లీ వేదికగా గూగుల్తో ఏపీ ప్రభుత్వం చరిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకుంది.**
**ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.**
**ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్,**
**గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఇతర ప్రతినిధుల సమక్షంలో ఈ చారిత్రక ఒప్పందం కుదిరింది.**
**ఈ ఒప్పందం ప్రకారం గూగూల్ విశాఖలో సుమారుగా 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది.**
**ఈ ప్రాజెక్టు ద్వారా విశాఖ ఏఐ సిటీగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.**

గేమ్ ఛేంజర్గా గూగుల్ ఏఐ డేటా సెంటర్ – గ్లోబల్ కనెక్టివిటీ కేంద్రంగా విశాఖ! (%జుం) %గూగుల్ ప్రస్థానం భారత్లో ప్రారంభమై 21 ఏళ్లయింది. ఇక్కడ సంస్థ కోసం 14 వేల మంది పనిచేస్తున్నారు. దేశంలోని ఐదు విభిన్న ప్రాంతాల్లో క్లౌడ్ సేవలు ప్రారంభించాం. ఇక్కడ పరికరాలు కూడా తయారు చేస్తున్నాం. చాలా విషయాల్లో భారత్కు మాకు ఇల్లులాంటిది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రోత్సాహంతో విశాఖపట్నంలో 1 గిగావాట్ ఏఐ హబ్ ఏర్పాటు చేస్తున్నాం. ఇది ప్రపంచంలో ఎక్కడా లేనంత భారీ ఏఐ హబ్' అని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో మంగళవారం ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ఐదేళ్లలో విశాఖలో దీనిపై 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడతాం. దీన్ని బహుళ గిగావాట్ల స్థాయికి తీసుకెళ్తాం. 12 విభిన్న దేశాల్లో ఉన్న ఏఐ సెంటర్లను నెట్వర్క్ చేయడంలో భాగంగా దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. అమెరికా వెలుపల ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద సెంటర్ ఇదే' అని చెప్పారు. ఇక గూగుల్ సంస్థ ఆసియాలో ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద ప్రాజెక్టు కూడా ఇదే కావటం విశేషం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ద్వారా 2028-32 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ప్రతి సంవత్సరం రూ.10,518 కోట్లు సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే సుమారుగా 1,88,220 ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే ఇంతటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం గూగుల్ సంస్థ విశాఖను ఎందుకు ఎంచుకుందనేదీ ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతికి ఎంత ప్రాధాన్యం ఇస్తోందో తెలిసిన సంగతే. ఏ ఫర్ అమరావతి.. పీ ఫర్ పోలవరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే స్వయానా చెప్పిన పరిస్థితి. అలాగే అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం అమరావతిలో ఐకానిక్ నిర్మాణాలు, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, అమరావతి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, అమరావతి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు వంటి ప్రాజెక్టులు చేపడుతోంది. మరి ఇంతలా ప్రాధాన్యం ఇస్తున్న అమరావతిలో గూగుల్ డేటా సెంటర్ ఎందుకు ఏర్పాటు చేయలేదనే ఆసక్తి కూడా వ్యక్తమవుతోంది. అయితే దీనికి ప్రధానంగా కొన్ని కారణాలు చెప్తున్నారు నిపుణులు.

***గూగుల్ డేటా సెంటర్ విశాఖలోనే ఎందుకంటే..*** డేటా సెంటర్ నిర్వహించాలంటే ఎక్కువ మె-ుత్తంలో మంచి నీరు అవసరం అవుతుంది. కూలింగ్ కోసం ఈ నీటిని ఉపయోగిస్తారు. అలాగే అత్యధిక స్థాయిలో విద్యుత్ కూడా అవసరం అవుతుందని నిపుణులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ విశాఖను ఎంచుకుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయానికి వస్తే సౌర శక్తి, పవన శక్తి ఎక్కువగా అందుబాటులో ఉంది. దీంతో విద్యుత్ కొరత తలెత్తే అవకాశం లేదని.. అలాగే సముద్రపు నీటిని డీశాలినేషన్ చేసుకుని మంచి నీటి అవసరాలు తీర్చుకోవచ్చనే ఉద్దేశంతోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే మన భారతదేశానికి సంబంధించిన డేటాను మన దేశంలోనే స్టోర్ చేయాలని కేంద్రం కోరినట్లు సమాచారం. దీంతో విశాఖలో ఏర్పాటు చేసే డేటా సెంటర్లో భారత్కు సంబంధించిన సమాచారాన్ని నిల్వ చేయనున్నట్లు తెలిసింది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. డేటా సెంటర్ ఏర్పాటు చేయాలంటే సీకేబుల్ అవసరం అవుతుంది. ఈ నేపథ్యంలో విశాఖ సముద్ర తీరానికి ఆనుకుని ఉండటంతో సముద్ర గర్భంలో కేబుల్స్ ఏర్పాటు చేసి ల్యాండింగ్ స్టేషన్లతో కనెక్ట్ అయ్యేందుకు సులువని ఇక్కడికి మొగ్గు చూపినట్లు సమాచారం. అలాగే గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్ర గర్భంలో సబ్ మెరైన్ కేబుల్ ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, డేటా ట్రాన్స్ఫర్ వేగం ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. ఈ విషయాలను అన్నింటిని పరిగణనలోకి తీసుకుని విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు.

***వేల మందికి ఉద్యోగాలు..*** ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ 15 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో విశాఖలో ఏర్పాటు చేయనున్న దేశంలోనే తొలి మెగా ఏఐ హబ్, డేటా సెంటర్ ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా దూసుకెళ్లేందుకు చోదక శక్తి కానుంది. రాష్ట్ర ఐటీ రంగాన్ని మేలు మలుపు తిప్పే గేమ్ ఛేంజర్గా నిలవనుంది. విశాఖలో గూగుల్ ఏర్పాటు చేసేది కేవలం డేటా సెంటర్ మాత్రమే కాకుండా కృత్రిమ మేధ ఆధారిత అప్లికేషన్స్ ప్రాసెస్ చేసేందుకు అవసరమైన కంప్యూటింగ్ సదుపాయాల్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

***గ్లోబల్ కనెక్టివిటీ హబ్గా మారనున్న విశాఖ :*** ఈ ప్రాజెక్టుపై గూగుల్ సంస్థ ఐదేళ్లలో సుమారు 1.33 లక్షల కోట్లు వెచ్చిస్తుందని అంచనా. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా శరవేగంగా ఎదుగుతున్న విశాఖకు గ్రోత్ స్టోరీలో గూగుల్ రావడం సువర్ణాధ్యాయంగా నిలుస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మైక్రోసాఫ్ట్ సంస్థ అమెరికాకి వెలుపల తమ డెవలప్మెంట్ సెంటర్ని హైదరాబాద్లో ఏర్పాటు చేయడం ఐటీ రంగంలో ఆ నగరం శరవేగంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పడింది. ఇప్పుడు గూగుల్ వంటి దిగ్గజ సంస్థ అమెరికాకి వెలుపల అతిపెద్ద ఏఐ డేటా హబ్ను విశాఖలో ఏర్పాటు చేయడంతో ఆ నగరం భవిష్యత్తులో హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు దీటుగా ఐటీ రంగంలో ఎదిగేందుకు దోహదం చేస్తుంది. ఈ ప్రాజెక్టుతో ప్రపంచం మొత్తం విశాఖవైపు చూస్తుంది. ఐటీ కంపెనీలతో పాటు, ఇతర రంగాలకు చెందినవారు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంది. పైగా వచ్చే నెలలో విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహించనున్న పెట్టుబడిదారుల సదస్సుకి సరిగ్గా నెల రోజుల ముందు ఇంత కీలకమైన ఒప్పందం జరగడం పెట్టుబడిదారుల్లో విశ్వాసం నెలకొల్పొతుంది. గూగుల్ ప్రాజెక్టుతో విశాఖ గ్లోబల్ కనెక్టివిటీ హబ్గా మారనుంది. సముద్రంలో వేసే కేబుళ్ల ద్వారా విశాఖ నుంచి 12 దేశాలతో గూగుల్ అనుసంధానమవుతుంది. జెమినీ ఏఐతో పాటు గూగుల్ అందించే ఇతర సేవలు కూడా ఈ డేటా సెంటర్ ద్వారా అందుతాయి.

## గూగుల్ డేటా సెంటర్ పై కుట్రలు..!?



ఆంధ్రప్రదేశ్లో ఐటీ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నం ఫలించి సుమారు 50 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఆసియా ఖండంలోనే అతిపెద్ద 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ ఏర్పాటుకు సిద్ధమైంది గూగుల్ . ఇందుకోసం 200 ఎకరాల భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంతో పాటు విశాఖలో సముద్రం, ప్రయాణ సౌకర్యాలు, మౌళిక వసతులు అన్నింటినీ పరిగణ లోకి తీసుకుని గుగుల్ సిద్ధమైంది. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. ఇండియాలోనే అతిపెద్ద క్యాంపస్ను ఇక్కడ నిర్మించాలని గూగుల్ ప్రణాళిక సిద్ధం చేసింది. బెంగళూరు, హైదరాబాద్లతో పోటీపడేలా విశాఖను తీర్చిదిద్దాలని ఐటీ మంత్రి నారా లోకేష్ భావిస్తున్నట్టే ఈ నెలలోనే గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ లాంటి సంస్థలు విశాఖలో తమ కార్యాలయాలు ఓపెన్ చేసేందుకు సిద్ధమయ్యాయి. గుల్ ఇక్కడ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా మరిన్ని సంస్థలు విశాఖ వచ్చేందుకు సుముఖత తెలుపుతాయని తద్వారా దక్షిణ భారతదేశంలోనే విశాఖపట్నంను ఐటీ హబ్ గా మార్చాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఐటీ సంస్థలకు అవసరమైన భూసేకరణపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మొదట మార్కెట్ విలువకు రెండున్నర రెట్లు అధికంగా పరిహారం అందించాలని నిర్ణయించింది. ఇక్కడ మార్కెట్ విలువ ఎకరానికి రూ.17లక్షలు ఉంది. అయితే రైతుల కోరిక మేరకు దీన్ని రూ.19.5 లక్షలకు పెంచారు. రెండున్నర రెట్లు అంటే.. దాదాపు ఎకరాకు రూ.48 లక్షలకు పైగా చెల్లించనుంది ప్రభుత్వం. ఈ ధరకు భూములిచ్చేందుకు రైతులు కూడా సుముఖత వ్యక్తం చేశారు. అంతేకాక, భూములిచ్చిన రైతులకు 3 సెంట్ల ఇంటి స్థలం, షాపింగ్ కాంప్లెక్స్లో షాపులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పిస్తామని హామి ఇచ్చింది. .అయితే, ఈ భూసేకరణ ప్రక్రియకు అడ్డంకులు సృష్టించేందుకు కొంతమంది కుట్రలు పన్నారు అక్కడి రైతులకు తెలియకుండా కోర్టులో తప్పుడు కేసులు దాఖలు చేసిన విషయం గమనించింది, రైతులకు తెలియకుండా బినామీల పేరుతో కోర్టులో 26 తప్పుడు కేసులు దాఖలు చేసినట్లు తేలింది. మొత్తం 34 మంది ఈ పని చేశారని, ఇందులో మరణించిన రైతులు కూడా ఉన్నారని గుర్తించారు. రైతుల ముసుగులో కొంతమంది వైసీపీ నేతలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నట్టు ప్రభుత్వం గుర్తించింది. దీంతో ఇలాంటి కుట్రలను ఆదిలోనే అడ్డుకోవాలని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని . భూసేకరణను వేగవంతం చేయాలని, అడ్డంకులు సృష్టించే వారిని ఉపేక్షించవద్దని అధికారుల ను అప్రమత్తం చేసింది.

ప్రపంచస్థాయి ఏఐ నిపుణులు ఇక్కడ తయారవుతారు. విశాఖలో గూగుల్ ఒక గిగావాట్ డేటా సెంటర్: సాధారణంగా కంప్యూటర్ల సామర్థ్యాన్ని స్టోరేజీ, కంప్యూటింగ్ సామర్థ్యం ఆధారంగా చెబుతారు. కానీ డేటా సెంటర్ల సామర్థ్యాన్ని విద్యుత్ వినియోగం ఆధారంగా లెక్కిస్తారు. డేటా సెంటర్లకు భారీగా విద్యుత్ అవసరమవుతుంది. విశాఖలో గూగుల్ ఒక గిగావాట్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. సాధారణ కంప్యూటర్లకు 100 నుంచి 200 వాట్ల విద్యుత్ అవసరమైతే, జీపీయూలు వాడే కంప్యూటర్లకు వాటి పరిమాణం, స్పీడ్ని బట్టి 300 నుంచి 400 వాట్స్ అవసరమవుతాయి. డేటా సెంటర్లో వేలకొద్దీ జీపీయూలు ఉంటాయి కాబట్టి భారీగా విద్యుత్ అవసరమవుతుంది. అక్కడ కంప్యూటింగ్తో పాటు, కంప్యూటర్లను చల్లబరిచేందుకూ విద్యుత్ కావాలి. విశాఖలో గూగుల్ ఏర్పాటు చేసే మెగా ప్రాజెక్టులో కేవలం సాఫ్ట్వేర్ ఇంజినీర్లకే కాకుండా, పలు కీలక రంగాలకు చెందిన నిపుణులకూ ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆర్టిఫిషియల్, మెషీన్ లెర్నింగ్ నిపుణులు, క్లౌడ్ ఆర్కిటెక్టు, సైబర్ సెక్యూరిటీ, డేటా గోప్యత నిపుణులు, డేటా సెంటర్ టెక్నీషియన్లు, సర్వర్లు, నెట్వర్క్ పరికరాలు, స్టోరేజీ సిస్టమ్ల ఇన్స్టలేషన్, నిర్వహణ, ట్రబుల్ షూటింగ్ ఇలా 24 గంటలూ వివిధ విభాగాల్లో 24 గంటలూ వేల సంఖ్యలో నిపుణులు పనిచేయాల్సి ఉంటుంది.

**– గొట్టిపాటి నాగేశ్వరరావు**
**సూర్య ప్రత్యేక ప్రతినిధి**
**ఒంగోలు – 70360 00444**

## లోకేశ్ కృషి ఫలితం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్తో చేసుకున్న ఒప్పందం ద్వారా ఏఐ ఆధారంగా పనిచేసే పలు కంపెనీలు గూగుల్ ఏఐ డేటా హబ్కి అనుబంధంగా విశాఖలో ఏర్పాటయ్యే అవకాశం ఉంది. వాటి వల్ల ఉద్యోగావకాశాలు మరింత పెరుగుతాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి ఫలితంగా గూగుల్ అమెరికాకి వెలుపల తమ అతి పెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకి విశాఖను ఎంచుకుంది. భారీ ఎత్తున డేటా స్టోరేజీ, కంప్యూటింగ్, కమ్యూనికేషన్ డేటా సెంటర్ చేసే ప్రధాన విధులు . విశాఖలో ఏర్పాటు చేసే ఏఐ డేటా హబ్లో డేటా సెంటర్ ఒక భాగం మాత్రమే. సాధారణంగా మన కంప్యూటర్లలో సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్లులు వినియోగిస్తారు. కానీ డేటా సెంటర్లలో గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూ), టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లు (టీపీయూ)లు, నాన్ వోలటైల్ మెమరీ ఎక్స్ప్రెస్ ఎన్వీఎం ఈ స్టోరేజీ వినియోగిస్తారు. ఒక్కో జీపీయూలో కొన్ని వేల సీపీయూలను వినియోగించడం వల్ల సమాంతరంగా అనేక అప్లికేషన్లు రన్ చేసేందుకు, కంప్యూటింగ్కు అవకాశం ఉంటుంది. విశాఖలో ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్ని గూగుల్ సంస్థ గూగుల్ సెర్చ్, ఆండ్రాయిడ్, గూగుల్ ప్లే, క్రోమ్, యూట్యూబ్, గూగుల్ మ్యాప్స్, వర్క్స్పేస్, గూగుల్ క్లౌడ్, గూగుల్ ప్లేస్, గూగుల్ ఎర్త్, జెమినీ ఏఐ వంటి తన సేవలకు అవసరమైన డేటా స్టోరేజీ, కంప్యూటింగ్కి వాడుకోవడంతో పాటు మన దేశంలోను, విదేశాల్లోను ఉన్న ఇతర సంస్థలకు స్టోరేజి, కంప్యూటింగ్ సేవల్ని అందిస్తుంది.




## చంద్రబాబు విజన్ రియలైజ్డ్



ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని "విజన్ రియలైజ్డ్"గా వర్ణించారు. "ఇది కేవలం పెట్టుబడి కాదుబీ ఇది మా దృష్టి సాకారం. ఆంధ్రప్రదేశ్ ప్రపం చం లోనే అతిపెద్ద టెక్నాలజీ పెట్టుబడులలో ఒకటిని హోస్ట్ చేయడానికి గర్విస్తుంది – మా పాలసీ బలం, గవర్నెన్స్, మా ప్రజల సామర్థ్యానికి ఇది సాక్ష్యం. విజాగ్లోని గూగుల్ డేటా సెంటర్ మా భారతదేశంలో ఏఐ క్యాపిటల్, గ్లోబల్ డిజిటల్ ఇన్నోవేషన్ హబ్గా మారే ప్రయాణానికి మూల స్తంభంగా ఉంటుంది" అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ భారతదేశంలో అతిపెద్ద డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విదేశీ పెట్టుబడి (ఎఫ్డీఐ)లలో ఒకటిగా నిలుస్తుంది. ఈ డేటా సెంటర్ విశాఖపట్నాన్ని "ఏఐ సిటీ వైజాగ్"గా మార్చి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్ గ్లోబల్ హబ్గా తయారు చేస్తుంది. ఇది భారతదేశ డిజిటల్ ఎకానమీకి మూలస్తంభంగా పనిచేస్తూ, ఏఐ, క్లౌడ్, ఐఓటీ, 5జి, ఈ-గవర్నెన్స్ ప్లాట్ఫారమ్లను ప్రోత్సహిస్తుంది. అక్సెస్ పార్ట్నర్షిప్ (2025), గూగుల్ ఆర్థిక నమూనా ప్రకారం, ఈ ప్రాజెక్ట్ 1,88,220 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇవి నిర్మాణం, డేటా సెంటర్ ఆపరేషన్లు, ఇంజనీరింగ్, ఐటీ, సప్లై చైన్ వంటి రంగాల్లో ఉంటాయి. దీని ద్వారా రాష్ట్ర జీఎస్డీపీకి 2028-2032 మధ్య ప్రతి సంవత్సరం సగటున రూ. 10,518 కోట్లు జమ అవుతాయి. గూగుల్ క్లౌడ్ ప్రొడక్టివిటీ ప్రభావం ద్వారా ప్రతి సంవత్సరం రూ. 9,553 కోట్లు డిజిటల్ ఎనేబుల్మెంట్ ద్వారా జమ అవుతాయి. ప్రోత్సాహకాల దశ తర్వాత ఎస్జీఎస్టి, విద్యుత్ డ్యూటీ, ప్రాపర్టీ ట్యాక్స్ ద్వారా రాష్ట్ర ఆదాయాలు పెరుగుతాయి. దేశవ్యాప్తంగా ఇలాంటి డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ హబ్లు 2047 నాటికి 10 మిలియన్ ఉద్యోగాలు, 2.1 ట్రిలియన్ డాలర్ల విలువైన సంపద సృష్టిస్తాయని మోడలింగ్ తెలిపింది. ఈ ప్రాజెక్ట్ పవర్, ఫైబర్ ఆప్టిక్స్, రియల్ ఎస్టేట్, టెలికాం రంగాల్లో పెరుగుదలకు

# రంజీ ట్రోఫీ సంబరం షురూ

## అన్ని జట్ల మధ్య హొరాహొరీ పోటీ!
## 91వ రంజీ సీజన్ నేటి నుంచి ప్రారంభం
## 38 జట్లు, రెండు దశల్లో 135 మ్యాచ్లు



ఐపీఎల్ మెరుపులు, ఆసియా కప్ %టి%20ల హొరు తర్వాత, అసలు సిసలైన క్రికెట్కు సమయం ఆసన్నమైంది. ఆటగాళ్ల ఓపికకు, నైపుణ్యానికి అసలైన పరీక్ష పెట్టే భారత దేశవాళీ క్రికెట్ ఛాలెంజ్, రంజీ ట్రోఫీ మొదలైంది. భారత క్రికెట్కు ఎందరో స్టార్ ఆటగాళ్లను అందించిన ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ 91వ సీజన్ నేటి (అక్టోబర్ 15) నుంచే 19 వేదికలలో ప్రారంభం కానుంది. ఈసారి కూడా యువ ఆటగాళ్లు తమ సత్తా చాటి, టీమ్ఇండియా, ఇండియా 'ఏ', ఐపీఎల్ జట్లలో చోటు దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇంతకీ ఈ సీజన్ ఫార్మాట్ ఏంటి? ఏయే జట్లు ఏ గ్రూపులో ఉన్నాయి? కెప్టెన్లు ఎవరు? తెలుసుకుందాం!

**ఫార్మాట్ అండ్ షెడ్యూల్! :** టోర్నమెంట్ రెండు దశల్లో జరుగుతుంది. మొదటి దశ అక్టోబర్ 15 నుంచి నవంబర్ 19 వరకు, రెండో దశ వచ్చే ఏడాది జనవరి 22 నుంచి ప్రారంభమవుతుంది. ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 24న జరుగుతుంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర తొలి మ్యాచ్లో ఉత్తర్రప్రదేశ్ను ఢీకొట్టనుంది. ఈమ్యాచ్ కాన్పూర్లో జరుగుతోంది. అటు హైదరాబాద్ జట్టు ఢిల్లీతో తలపడుతోంది. ఈ మ్యాచ్ హైదరాబాద్లోనే జరుగుతోంది. తొలి మ్యాచ్ అక్టోబర్ 15 – 18 దాకా సాగుతుంది.అయితే ఈ ఏడాది రంజీ ట్రోఫీ ఫార్మాట్లో కొన్ని మార్పులు చేశారు. మొత్తం 38 జట్లను రెండు విభాగాలుగా విభజించారు. 32 జట్లను 8 జట్ల చొప్పున నాలుగు గ్రూపులుగా (ఎలైట్ ఏ, బీ, సీ, డీ) విభజించారు. ప్రతి జట్టూ తమ గ్రూపులోని మిగతా 7 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. మిగిలిన ఇంకో 6 జట్లు ప్లేట్ లీగ్లో పోటీపడతాయి.

క్వాలిఫికేషన్, ప్రమోషన్ : ప్రతి ఎలైట్ గ్రూప్ నుంచి టాప్– 2 జట్లు క్వార్టర్ఫైనల్స్కు అర్హత సాధిస్తాయి. ప్లేట్ లీగ్లోని టాప్–2 జట్లు వచ్చే సీజన్కు ఎలైట్ గ్రూప్స్ నేరుగా ప్రమోట్ అవుతాయి. అలాగే, ఎలైట్ గ్రూప్స్లో అత్యంత పేలవ ప్రదర్శన చేసిన రెండు జట్లు ప్లేట్ లీగ్ వెళ్తాయి.

**గ్రూపుల వివరాలు :** డిఫెండింగ్ ఛాంపియన్ విదర్భ 'ఎలైట్ ఏ' గ్రూప్లో ఉండగా, గత ఏడాది రన్నరప్ కేరళ 'ఎలైట్ బీ' గ్రూప్లో ఉంది. మన తెలుగు రాష్ట్రాల జట్లలో ఆంధ్ర 'ఎలైట్ ఏ'లో, హైదరాబాద్ 'ఎలైట్ డీ'లో ఉన్నాయి.

ఎలైట్ ఏ: విదర్భ, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, జార?ండ్, బరోడా, ఆంధ్ర, ఒడిశా, నాగాలాండ్
ఎలైట్ బీ: కేరళ, పంజాబ్, మధ్య ప్రదేశ్, కర్ణాటక, సౌరాష్ట్ర, మహారాష్ట్ర, గోవా, చండీగఢ్
ఎలైట్ సీ: గుజరాత్, రైల్వేస్, బెంగాల్, హర్యానా, అస్సాం, ఉత్తరాఖండ్, సర్వీసెస్, త్రిపుర
ఎలైట్ డీ: ముంబై, జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ, రాజస్థాన్, హైదరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్గఢ్, పుదుచ్చేరి
ప్లేట్: అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, మిజోరాం, మేఘాలయ, మణిపూర్, బీహార్

**కెప్టెన్లు వీరే :** ఈ రంజీ సీజన్కు అన్ని జట్ల కెప్టెన్లను ప్రకటించారు. ముంబయికి శార్దూల్ ఠాకూర్, కర్ణాటకకు మయాంక్ అగర్వాల్, జార?ండ్కు ఇషాన్ కిషన్ వంటి స్టార్ ఆటగాళ్లు నాయకత్వం వహించనున్నారు. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, ఆంధ్ర జట్టుకు రికీ భుయ్, హైదరాబాద్ జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు.

విదర్భ: అక్షయ్ వాడ్కర్
కేరళ: మహ్మద్ అజారుద్దీన్
ముంబయి: శార్దూల్ ఠాకూర్
హైదరాబాద్: తిలక్ వర్మ
ఆంధ్ర: రికీ భుయ్
తమిళనాడు: ఎన్. జగదీశన్
కర్ణాటక: మయాంక్ అగర్వాల్
ఢిల్లీ: ఆయుష్ బదోని
సౌరాష్ట్ర: జయదేవ్ ఉనద్కత్
పంజాబ్: నమన్ ధిర్
జార?ండ్: ఇషాన్ కిషన్

మొత్తం 135 మ్యాచ్లతో కూడిన ఈ భారీ టోర్నమెంట్, రాబోయే ఐదు నెలల పాటు క్రికెట్ అభిమానులకు అసలైన వినోదాన్ని పంచనుంది. ఎందరో యువ ప్రతిభావంతులు వెలుగులోకి రావడానికి, సీనియర్లు తమ ఫామ్ను నిరూపించుకోవడానికి రంజీ ట్రోఫీ ఒక సరైన వేదిక. మరి ఈ ఏడాది ఈ ప్రతిష్టాత్మక ట్రోఫీని ఏ జట్టు గెలుచుకుంటుందో చూడాలి.

హైదరాబాద్ రంజీ జట్టు : తిలక్ వర్మ (కెప్టెన్), సీవీ మిలింద్, తన్మయ్, అభిరత్ రెడ్డి, హిమతేజ, తనయ్ త్యాగరాజన్, రోహిత్ రాయుడు, నిశాంత్, అనికేత్ రెడ్డి, కార్తికేయ, అలీ కాచి డైమండ్, రాహుల్ రాదేశ్

# భారత్ కు బంపర్ ఆఫర్!

## వర్షానికి శ్రీలంక-న్యూజిలాండ్ మ్యాచ్ రద్దు - టీమ్ ఇండియాకు లాభం!



మహిళల ప్రపంచకప్ 2025లో శ్రీలంక– న్యూజిలాండ్ మధ్య మంగళవారం జరిగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం కురవడంతో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేయలేకపోయింది. దీంతో మ్యాచ్ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటన చేశారు. ఇక ఇరు జట్లు తలా ఒక పాయింట్తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ మ్యాచ్ రద్దు అవ్వడం టీమ్ఇండియాకు కలిసొచ్చింది. అదెలాగంటే?

**వాళ్లకు భారీ దెబ్బ :** తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 6 వికెట్ల నష్టానికి 258 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. అయితే లంక ఇన్నింగ్స్ అనంతరం న్యూజిలాండ్ ఛేజింగ్ ప్రారంభించేలోపే స్టేడియంలో మళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో మ్యాచ్ క్యాన్సిల్ అయ్యింది. ఇక ఈ మ్యాచ్ రద్దవడంతో శ్రీలంక 2 పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. ఇప్పటిదాకా శ్రీలంక గెలుపు నమోదు చేయలేదు. నాలుగు మ్యాచ్లో రెండు ఓడగా, ఇంకా రెండు మ్యాచ్లు రద్దు అయ్యాయి. మరోవైపు న్యూజిలాండ్ 3 పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. అయితే ఈ మ్యాచ్ రద్దు అవ్వడం ఈ రెండు జట్లకు భారీ దెబ్బకొట్టినట్లైంది.

**భారత్కు లాభం! :** అయితే టోర్నీలో ప్రస్తుతం భారత్– కివీస్ మధ్య సెమీస్ రేసు రసవత్తరంగా ఉంది. తాజాగా మ్యాచ్ క్యాన్సిల్ అవ్వడంతో శ్రీలంకకు సెమీఫైనల్ అవకాశాలు కష్టమయ్యాయి. మరోవైపు కివీస్ కూడా సెమీస్ ఛాన్స్ను సంక్లిష్టం చేసుకుంది. ఇది భారత్కు ఒక రకంగా మంచి అవకాశం. టీమ్ఇండియా తమ తదుపరి మ్యాచ్లో అన్నింట్లో నెగ్గితే 10 పాయింట్లు వస్తాయి. ఒకవేళ కివీస్ ఇకపై ఆడే 3 మ్యాచ్లో విజయం సాధిస్తే 9 పాయింట్లే అవుతాయి. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ ఏటంటే? భారత్– కివీస్ మధ్య కూడా ఒక మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్లో నెగ్గిన వాళ్లకు సెమీ ఫైనల్కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి.

**నిలక్షి మెరుపులు :** ఈ మ్యాచ్లో శ్రీలంక బ్యాటింగ్ ఎంచుకొని నిలక్షి డి సిల్వా (55 పరుగులు నాటౌట్, 28 బంతుల్లో) మెరుపులు మెరిపించింది. కేవలం 26 బంతుల్లోనే 50 పరుగులు మార్క్ అందుకుంది. ఈ క్రమంలో వరల్డ్కప్ టోర్నమెంట్లో వేగవంతమైన అర్ధశతకం సాధించింది. ఇందులో 7 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. కెప్టెన్ చమరి అటపట్టు (53 పరుగులు) అర్ధశతకం సాధించింది. దీంతో 6 వికెట్లకు లంక 258 పరుగులు చేసింది.

**బ్యాటింగ్ఆర్డర్లో వ్యూహాత్మక మార్పు :** కెప్టెన్ అటపట్టు, యువ బ్యాటర్ విశ్మీ గుణరత్నే (42)తో కలిసి 101 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. హసిని పెరెరా కూడా 44 పరుగులతో జట్టుకు మద్దతు ఇచ్చింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే అటాపట్టు అద్భుతమైన కవర్ డ్రైవ్తో ప్రారంభించి తన ధోరణి స్పష్టంచేసింది. తొలి విజయానికై ఎదురుచూస్తున్న శ్రీలంక టాప్ఆర్డర్లో వ్యూహాత్మక మార్పు చేసింది. 20 ఏళ్ల గుణరత్నెను కెప్టెన్తో కలిసి ఓపెనింగ్కు పంపింది, ఆ నిర్ణయం విజయవంతమైంది.

# ఐపిఎల్‌కు విరాట్ రిటైర్మెంట్

## అందుకే ఆరసిబి కాంట్రాక్ట్ రెన్యువల్ చేయలేదా?



2008 నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఐకాన్ ప్లేయర్గా ఉన్నాడు విరాట్ కోహ్లీ. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 2025లో ఆ జట్టుకు మొట్టమొదటి ఐపీఎల్ ట్రోఫీని అందించాడు. ఆ చరిత్రాత్మక విజయం తర్వాత, 'కింగ్' మరిన్ని సీజన్లు ఆడతాడని ఫ్యాన్స్ అందరూ ఆనందంలో ఉండగా, ఒక్కసారిగా ఒక వార్త పెను తుఫానులా దూసుకొచ్చింది. విరాట్ కోహ్లీ ఐపీఎల్కు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడా? ఆర్సీబీతో తన కాంట్రాక్ట్ను రెన్యువల్ చేసుకోవడానికి నిరాకరించాడా? అనే గాసిప్స్ వైరల్ అయ్యాయి. మరి అసలు ఇందులో ఉన్న నిజం ఏంటి?

ఇటీవల వచ్చిన కొన్ని మీడియా రిపోర్టుల ప్రకారం, ఐపీఎల్ 2026 సీజన్కు ముందు విరాట్ కోహ్లీ %=జదీ%తో తన కమర్షియల్ కాంట్రాక్ట్ను రెన్యువల్ చేసుకోవడానికి నిరాకరించినట్లు తెలిసింది. అంతేకాకుండా "భవిష్యత్ ప్రణాళికలలో నన్ను (విరాట్ను) ఉపయోగించుకోవద్దు" అని యాజమాన్యానికి తాను సూచించినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇప్పటికే టెస్టు, టీ20 ఇంటర్నేషనల్స్కు వీడ్కోలు పలికిన కోహ్లీ, ఇప్పుడు ఐపీఎల్కు కూడా గుడ్ బై చెప్పేస్తున్నాడనే వార్తలు ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్కు గురి చేస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ విషయంపై పెద్ద చర్చే జరిగుతోంది.

**అసలు కథేంటి?**

ఈ రిటైర్మెంట్ రూమర్స్కు టీమ్ఇండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా స్పష్టతనిచ్చాడు. ఫ్యాన్స్ కంగారు పడాల్సిన అవసరం లేదని, అసలు విషయం వేరే ఉందని చెప్పాడు. కోహ్లీ నిరాకరించింది ఆర్సీబీతో తన ప్లేయింగ్ కాంట్రాక్ట్ను కాదని, కేవలం కమర్షియల్ కాంట్రాక్ట్ను మాత్రమేనని వివరించాడు. "అతను ఒక కమర్షియల్ కాంట్రాక్ట్ను తిరస్కరించాడు. అంతమాత్రాన అతను ఆర్సీబీని వదిలేస్తున్నట్లు కాదు. విరాట్ ఆడితే, కచ్చితంగా అదే ఫ్రాంచైజీకి ఆడతాడు" అని చోప్రా తన యూట్యూబ్ ఛానెల్లో స్పష్టం చేశాడు. అంటే కోహ్లీ జట్టుతో ఆడటానికి, జట్టు ప్రమోషనల్ యాక్టివిటీస్కు వేర్వేరు ఒప్పందాలు ఉండవచ్చని, అందులో కమర్షియల్ డీల్ను మాత్రమే వద్దనుకున్నాడని తెలుస్తోంది.

**ట్రోఫీ గెలిచాక రిటైర్ అవుతాడా? లాజిక్ ఏంటి?**

ఆకాశ్ చోప్రా ఈ విషయంలో మరో ముఖ్యమైన పాయింట్ను లేవనెత్తాడు. 17 ఏళ్లుగా ఊరిస్తున్న ఐపీఎల్ ట్రోఫీని ఎంతో కష్టపడి 2025లో విరాట్ కోహ్లీ సాధించాడు. ఇన్నేళ్ల కల నెరవేరిన వెంటనే, ఆ ఆనందాన్ని వదిలిపెట్టి ఎవరైనా రిటైర్ అవుతారా? అని ప్రశ్నించాడు. పైగా, 2025 ఫైనల్ గెలిచిన తర్వాత కోహ్లీ మాట్లాడుతూ "నేను ఐపీఎల్లో నా చివరి రోజు వరకు ఆర్సీబీకే ఆడతాను" అని ఎంతో ఎమోషనల్గా చెప్పాడు. ఈ మాటలు రిటైర్మెంట్ వార్తలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. కాబట్టి, ఐపీఎల్ నుంచి కోహ్లీ రిటైర్ అవుతున్నాడనే వార్తలలో లాజిక్ లేదని చాలా మంది అభిప్రాయపడుతున్నారు.

**మరి కోహ్లీ ప్లాన్ఏంటి?**

విరాట్ కోహ్లీ రిటైర్ అవ్వడం లేదంటే, మరి కమర్షియల్ కాంట్రాక్ట్ను ఎందుకు వద్దనుకున్నాడు? దీనికి రెండు కారణాలు ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకటి, తన వర్క్లోడ్ను తగ్గించుకోవడం. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్కు దూరమైన కోహ్లీ, ఫ్యామిలీతో ఎక్కువ సమయం గడపడానికి, కేవలం ఆటపైనే దృష్టి పెట్టడానికి వాణిజ్య ఒప్పందాలను తగ్గించుకుంటున్నాడు. అందుకే, కెప్టెన్సీ కోసం కూడా రజత్ పాటిదార్ పేరును సూచించినట్లు వార్తలు వచ్చాయి. ఆర్సీబీ ఫ్రాంచైజీని అమ్మకానికి పెట్టబోతున్నారని వస్తున్న రూమర్స్ రెండో రీజన్ కావొచ్చు. ఒకవేళ యాజమాన్యం మారితే, కమర్షియల్ డీల్స్లో కూడా మార్పులు రావచ్చు. అందుకే కోహ్లీ వేచి చూసే ధోరణిలో ఉన్నాడని తెలుస్తోంది.

మొత్తం మీద, ఇప్పటివరకు వచ్చిన సమాచారం ప్రకారం, విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి రిటైర్ అవ్వడం లేదు. అతను ఆర్సీబీతో తన ప్లేయింగ్ కాంట్రాక్ట్ను కొనసాగిస్తాడు. కేవలం కమర్షియల్ వ్యవహారాలకే ప్రస్తుతానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. కాబట్టి, ఫ్యాన్స్ అందరూ ఊపిరి పీల్చుకోవచ్చు. 'కింగ్' కోహ్లీ రిటైర్మెంట్ అనేది ఎప్పటికైనా ఐపీఎల్లో ఒక సంచలనంగా ఉంటుంది. కానీ ఆ రోజు ఇంకా రాలేదు. 2026 ఐపీఎల్లో కూడా ఆర్సీబీ తరపున కోహ్లీ మరోసారి ట్రోఫీ కోసం పోటీపడడం ఖాయం.

# డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత్, పాక్ పోరు



పాకిస్తాన్ తన ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. 2025–27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ (డబ్ల్యూటిసి )లో తన తొలి విజయాన్ని నమోదు చేసింది. లాహొర్లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో పాకిస్తాన్ 93 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీని ఫలితంగా డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో తీవ్ర పరాజయం పాలైంది. పాకిస్తాన్ టీమ్ ఇండియాను అధిగమించి రెండవ స్థానానికి చేరుకుంది. ఈసారి టైటిల్ మ్యాచ్లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య కీలక పోరుకు దారితీసే ఆసక్తికరమైన సమీకరణం వెలుగు చూసింది.

**సమీకరణం ఏమిటి?**

వెస్టిండీస్తో జరిగిన టెస్ట్ సిరీస్లో అద్భుతమైన విజయం సాధించిన తర్వాత, టీం ఇండియా ఇప్పుడు స్వదేశంలో దక్షిణాఫ్రికా సవాలును ఎదుర్కోనుంది. టీం ఇండియా ప్రస్తుతం డబ్ల్యూటిసి 2025–27లో ఆడటానికి 11 టెస్ట్ మ్యాచ్లు ఉన్నాయి. వీటిలో ఏడు మ్యాచ్లు స్వదేశంలో ఆడనుంది. దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్ట్ల సిరీస్ నవంబర్ 14న ప్రారంభమవుతుంది. దీని తర్వాత, టీం ఇండియా రెండు టెస్ట్ మ్యాచ్ల కోసం ఆగస్టు 2026లో శ్రీలంకకు వెళుతుంది. భారత జట్టు అక్టోబర్–నవంబర్ 2026లో న్యూజిలాండ్లో పర్యటిస్తుంది.

అక్కడ కూడా టీం ఇండియా రెండు టెస్ట్ల సిరీస్ ఆడుతుంది. ఆ తర్వాత, స్వదేశంలో ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్ల సిరీస్ ఆడతారు. ఈ సిరీస్ 2027 జనవరి–ఫిబ్రవరిలో జరుగుతుంది. టీం ఇండియా స్వదేశంలో ఏడు టెస్ట్ మ్యాచ్లు ఆడుతుంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు వారిని ఓడించడం చాలా కష్టం. ఈ ఛాంపియన్షిప్లో టీం ఇండియా ఫైనల్కు చేరుకోవడానికి ఇది ఒక అవకాశంగా మారుతుంది. పాకిస్తాన్ విషయంలో కూడా ఇలాంటి సమీకరణం ఉద్భవిస్తోంది.

**పాకిస్తాన్సొంతగడ్డపై చాలా మ్యాచ్లు..**

దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ గెలిచిన తర్వాత, పాకిస్తాన్ డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో రెండవ స్థానానికి చేరుకుంది. ఈ టెస్ట్ మ్యాచ్ తర్వాత, పాకిస్తాన్ ఇప్పుడు డబ్ల్యూటిసి 2025–27లో 12 టెస్ట్ మ్యాచ్లు ఆడనుంది. వీటిలో 5 టెస్ట్ మ్యాచ్లు స్వదేశంలో జరుగుతాయి. 7 టెస్ట్ మ్యాచ్లు విదేశీ గడ్డపై జరుగుతాయి. అక్టోబర్ 20న దక్షిణాఫ్రికాతో ప్రారంభమయ్యే రెండవ టెస్ట్ మ్యాచ్ తర్వాత, పాకిస్తాన్ జట్టు నవంబర్ 2026లో స్వదేశంలో శ్రీలంకతో రెండు టెస్ట్ల సిరీస్ను ఆడుతుంది. ఆ తర్వాత, మార్చి 2027లో న్యూజిలాండ్తో రెండు టెస్ట్ల సిరీస్ను కూడా ఆడుతుంది.



# కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించిన కుల్దీప్

## టాప్ 5లోకి జైస్వాల్ ఎంట్రీ- లేటెస్ట్ ర్యాంకింగ్స్

టీమ్ఇండియా స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఐసీసీ ర్యాకింగ్స్లో అదరగొట్టాడు. బుధవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్లో కెరీర్ అత్యుత్తమ పొజిషన్ సాధించాడు. తాజా ర్యాకింగ్స్లో కుల్దీప్ ఏకంగా ఏడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 689 రేటింగ్స్తో ప్రస్తుతం 14వ ప్లేస్లో కొనసాగుతున్నాడు. 882 రేటింగ్స్తో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్లోనే ఉన్నాడు. అయితే ఈసారి టాప్ 5 బౌలింగ్ ర్యాంకుల్లో ఎలాంటి మార్పు జరగలేదు. కానీ రేటింగ్స్లో స్వల్ప మార్పులు జరిగాయి.

స్వదేశంలో వెస్టిండీస్తో రీసెంట్గా జరిగిన ఢిల్లీ టెస్టులో కుల్దీప్ అదరగొట్టాడు. ఈ మ్యాచ్లో అతడు 8 వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తన స్పిన్ బౌలింగ్తో గింగిరాలు తిప్పుతూ వెస్టిండీస్ బ్యాటింగ్ ఆర్డర్ను కుప్ప కూల్చాడు. దీంతో రెండు మ్యాచ్లో కుల్దీప్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇక రెండు మ్యాచ్ల ఈ సిరీస్లోనూ అత్యధిక వికెట్లు పడగొట్టిన ఘనత కూడా కుల్దీప్ పేరిటే ఉంది. రెండు టెస్టుల్లో కుల్దీప్ 12 వికెట్లు కూల్చాడు.

**టాప్ 5 టెస్టు బౌలర్లు**

జస్ప్రీత్ బుమ్రా (భారత్) – 882 రేటింగ్స్
కగిసో రబాడ (సౌతాఫ్రికా)– 851 రేటింగ్స్
మ్యాట్ హెన్రీ (న్యూజిలాండ్)– 846 రేటింగ్స్
పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా)– 838 రేటింగ్స్



జోష్ హేజిల్వుడ్ (ఆస్ట్రేలియా)– 815 రేటింగ్స్

మరోవైపు టెస్టు బ్యాటింగ్ విభాగంలో యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ రెండు స్థానాలు ఎగబాకి టాప్ 5లోకి దూసుకొచ్చాడు. వెస్టిండీస్తో రెండో టెస్టులో భారీ సెంచరీ (175 పరుగులు) చేయడంతో జైస్వాల్ రెండు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్తో ప్రస్తుతం జైస్వాల్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. టాప్ 5లో టీమ్ఇండియా నుంచి జైస్వాల్ ఒక్కడే ఉండడం విశేషం. కాగా భారత్తో రెండో టెస్టులో సెంచరీలతో మెరిసిన వెస్టిండీస్ బ్యాటర్లు షయ్ హొూప్ 34 స్థానాలు ఎగబాకి (446 రేటింగ్స్) 66వ ప్లేస్ దక్కించుకున్నాడు. జాన్ కాంప్బెల్ 68వ స్థానానికి చేరుకున్నాడు. ఇక ఈ జాబితాలో ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

**టాప్ 5 టెస్టు బ్యాటర్లు**

జో రూట్ (ఇంగ్లాండ్)– 908 రేటింగ్స్
హ్యారీ బ్రూక్ (ఇంగ్లాండ్) – 868 రేటింగ్స్
కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్)– 850 రేటింగ్స్
స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా)– 816 రేటింగ్స్
యశస్వీ జైస్వాల్ (భారత్) – 790 రేటింగ్స్

ఇక వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్లో ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ రషీద్ ఖాన్ మళ్లీ టాప్లోకి వచ్చాడు. బంగ్లాదేశ్తో జరిగిన వన్డే సిరీస్లో అత్యుత్తమంగా రాణించిన రషీద్ అగ్రస్థానం దక్కించుకున్నాడు. ఈ సిరీస్లో 11 వికెట్లు కూల్చిన రషీద్ 5 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 710 రేటింగ్స్తో టాప్లోకి దూసుకొచ్చాడు. ఈ లిస్టో టాప్ 10లో టీమ్ఇండియా నుంచి ఇద్దరు బౌలర్లు ఉన్నారు. కుల్దీప్ యాదవ్ 5 స్థానంలో ఉండగా, రవీంద్ర జడేజా 10వ ప్లేస్లో కొనసాగుతున్నాడు.

సూర్య
హైదరాబాద్
గురువారం
16 అక్టోబర్ 2025
suryachitramagazine@gmail.com



# 'మిత్ర మండలి' స్క్రిప్ట్ విన్నప్పుడు నేను ఫుల్ ఎంజాయ్ చేశాను

బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలో ఆయన చెప్పిన సంగతులివే..

**అనుదీప్, విజయేందర్ కలిసి ఈ కథను రాసుకున్నారా?**

అనుదీప్, విజయ్, ఆదిత్య హాసన్, కళ్యాణ్ శంకర్ ఇలా అందరూ రూమ్ మేట్స్. ఎవరి ప్రభావం ఎవరి మీద పడింది అన్నది చెప్పడం కష్టం. వీళ్లకున్న పిచ్చే వాళ్లను కలిపినట్టుంది. విజయేందర్ చెప్పిన కథ వింటే.. అనుదీప్ కథను కాపీ కొట్టాడా? అని అనిపించింది. కానీ ప్రతీ ఒక్క విషయాన్ని ఎంతో వివరంగా చెప్పాడు. అప్పుడు నాకు విజయేందర్ సొంత కథే అని అర్థమైంది. బన్నీ వాస్ మిత్రమండలి, విజయేందర్ మిత్రమండలి, ఆర్టిస్టుల మిత్రమండలి, టెక్నీషియన్స్ మిత్రమండలి ఇలా అందరం కలిసి ఈ మూవీని చేశాం.



**'జాతి రత్నాలు' ఇచ్చిన కాన్ఫిడెంట్‌తోనే ఈ మూవీని ఓకే చేశారా?**

అనుదీప్ ఆ టైంలో 'జాతి రత్నాలు' కథ చెప్పినప్పుడు ఆయన రైటింగ్ నాకు చాలా నచ్చింది. సమాజంలోని కొన్ని సమస్యల్ని సెటైరికల్‌గా చెబుతుంటారు. ఇందులో కుల వ్యవస్థ మీద విజయేందర్ మంచి సెటైరికల్ సీన్లు రాసుకున్నారు. సినిమాల్లో ఇచ్చే సందేశాల ద్వారా సమాజం మారుతుందని నేను నమ్మను.

**సోషల్ మీడియాలో వచ్చే నెగెటివ్ కామెంట్లు, క్రింజ్ అనే కామెంట్ల మీద మీ అభిప్రాయం ఏంటి?**

అవతలి వాళ్లని నవ్వించే ప్రయత్నం చేయడం తప్పు కాదు. కానీ అవతలి వాళ్లని తక్కువ చేసి కామెడీ చేయడమే నా దృష్టిలో క్రింజ్ అవుతుంది. కొన్ని సార్లు వాదనలు గెలవలేనప్పుడు, మనల్ని ఏమీ చేయలేకపోతోన్నప్పుడు అలాంటి నెగెటివ్ కామెంట్లను చేస్తుంటారు. కొన్ని కొందరికి వర్కౌట్ అవుతుంది.. ఇంకొన్ని కొందరికి వర్కౌట్ కావు.

**ఇప్పుడు ఏ కామెడీ సినిమా వచ్చినా కూడా 'జాతి రత్నాలు'తో పోల్చేస్తున్నారు? మళ్లీ ఇలాంటి జానర్‌లోనే సినిమా ఎందుకు చేస్తున్నారు?**

'జాతి రత్నాలు', 'మిత్ర మండలి' ఒకేలా ఉండవు. 'జాతి రత్నాలు' తరువాత '35 చిన్న కథ కాదు', 'కోర్ట్' వంటి డిఫరెంట్ చిత్రాలు చేశాను. ఎప్పుడూ ఒకే రకమైన జానర్ చిత్రాల్ని చేయడం నాకు కూడా ఇష్టం ఉండవు. 'జాతి రత్నాలు' టైపులో ఎవరైనా కథ చెబితే కూడా వద్దని అంటాను.

**మీ 'మిత్ర మండలి' మీద కావాలనే నెగెటివ్ క్యాంపైన్ జరుగుతోందా?**

విమర్శించే హక్కు ఎవరికైనా ఉంటుంది. నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తే బాగుంటుంది. కానీ కావాలనే ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నారు. కించ పర్చాలని, కిందకు తొక్కాలని టార్గెటెడ్‌గా హేట్‌ను వ్యాప్తి చేస్తున్నారు. అలాంటి ద్వేషాన్ని వ్యాప్తి చేసే వాళ్ల కోసం మేం నలుగురు కలిసి ఆ ఫన్నీ వీడియోని చేశాం. అలా టార్గెటెడ్ హేట్రెడ్‌ని స్ప్రెడ్ చేసే వాళ్లు కనీసం సొంత పేరు కూడా పెట్టుకోరు. ఏవేవో పేర్లతో, ఫేక్ ఐడీలతో ఇలాంటి పనుల్ని చేసే వారిని మనం ఏం చేయగలం.

**'మిత్ర మండలి'పై ఓవర్సీస్‌లో ఎలాంటి బజ్ ఉంది?**

'మిత్ర మండలి'పై ఓవర్సీస్‌లో మంచి బజ్ ఉంది. అక్కడి వాళ్లు మనకంటే ఎక్కువ డబ్బులు పెట్టి సినిమాని చూస్తుంటారు. మన భాష, మన వాళ్ల మీద ఉన్న అభిమానంతో తెలుగు సినిమాల్ని చూస్తుంటారు. అలాంటి వారందరినీ మా 'మిత్ర మండలి' నవ్విస్తుంది.

# సాయి దుర్గ తేజ్ సంబరాల యేటిగట్టు గ్లింప్స్

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ పుట్టిన రోజు (అక్టోబర్ 15) సందర్భంగా ప్రెస్టీజియస్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ 'సంబరాల యేటిగట్టు' నుంచి గ్లింప్స్ రిలీజ్ చేశారు. అసుర ఆగమన అంటూ రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ చూస్తే అందరూ ఆశ్చర్యపోవాల్సిందే. దాదాపు 125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ ప్రాజెక్ట్ సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా చిత్రంగా మారనుంది. ఈ మూవీ వరల్డ్‌ని పరిచయం చేసేందుకు తేజ్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ మాత్రం ఇప్పుడు అంతటా హాట్ టాపిక్‌గా మారింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ మీద ఈ మూవీని కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు నిర్మించారు. రోహిత్ కె.పి దర్శకత్వం వహించిన ఈ ప్రాజెక్ట్ గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. 'అసుర సంధ్య వేళ మొదలైంది' అంటూ తేజ్ చివర్లో చెప్పిన డైలాగ్, అంతకు ముందు చూపించిన విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్ నెవ్వర్ బిఫోర్ అనేలా ఉన్నాయి. ఇక తేజ్ ఈ మూవీ కోసం ఎంత కష్టపడ్డాడు.. ఎంతలా తన శరీరాకృతిని మార్చుకున్నాడు.. అందుకోసం ఎంత కష్టపడ్డాడు అన్న విషయాలు అర్థం అవుతున్నాయి. కండలు తిరిగిన ఆ దేహాన్ని చూస్తుంటే సాయి దుర్గ తేజ్ ఎంతలా శ్రమించాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'సంబరాల ఏటి గట్టు' మూవీలో ఓ యోధుడిలా కనిపించేందుకు తేజ్ వ్యాయామం, కఠినమైన డైట్ అంటూ చాలా కష్టపడుతున్నారు. 'అసుర ఆగమనం' అంటూ ఒక్క గ్లింప్స్‌తోనే నేషనల్ వైడ్‌గా మంటలు పుట్టించేశారు. పాన్ ఇండియా స్టాండర్డ్స్‌కి తగ్గట్టుగా విజువల్స్, బీజీఎం, యాక్షన్ సీక్వెన్స్ కనిపిస్తున్నాయి. ఈ మూవీని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దేందుకు టీం శ్రమిస్తోంది. సినిమాటోగ్రాఫర్ వెట్రివేల్ పళనిసామి కెమెరా పనితనం గురించి గ్లింప్స్ చెబుతోంది. యాక్షన్ కొరియోగ్రఫీ మరింత ప్రత్యేక ఆకర్షణీయంగా మారనుందనిపిస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ బీజీఎం అయితే గూస్ బంప్స్‌లా ఉంది.



# దీపావళి పటాసులు

పండుగ వస్తుందంటే చాలు.. వివిధ సినిమాలు బాక్సాఫీస్ వద్ద రిలీజ్ అయ్యేందుకు ఎప్పుడూ సిద్ధమవుతుంటాయి. ఇప్పుడు మరికొద్ది రోజుల్లో దీపావళి పండుగ రానుండగా.. పలు చిత్రాలు థియేటర్స్ లో విడుదల అవ్వనున్నాయి. తెలుసు కదా, డ్యూడ్, కె- ర్యాంప్, మిత్రమండలి చిత్రాలు దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ప్రియదర్శి, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, నిహారిక ఎన్‌ఎం లీడ్ రోల్స్ లో నటించిన కామెడీ ఎంటర్టైనర్ మిత్రమండలి మూవీ అక్టోబర్ 16వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన తెలుసు కదా మూవీ.. అక్టోబర్ 17వ తేదీన వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో సందడి చేయనుంది. %హాశ్రీంశీ =ఝుం% - రకుల్ మూవీ ట్రైలర్.. అది మిస్ అయినట్టుందే అదే రోజు లవ్ టుడే, రిటర్న్ ఆఫ్ డ్రాగన్ చిత్రాలతో తెలుగులో కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకున్న కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన లేటెస్ట్ మూవీ డ్యూడ్ విడుదల కానుంది. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన రొమాంటిక్ ఎంటర్టైనర్ కె- ర్యాంప్ మూవీ అక్టోబర్ 18వ తేదీన విడుదల కానుంది. అయితే ఆ నాలుగు సినిమాలకు సంబంధించి ఇప్పటికే మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బిజినెస్ డీల్స్ ను కంప్లీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన థియేట్రికల్ రైట్స్ ను ఇప్పటికే సేల్ చేశారు. మిత్రమండలి మూవీని మేకర్స్ సొంతంగా రిలీజ్ చేయనుండగా, మిగతా మూడు చిత్రాల హక్కులు సాలిడ్ నెంబర్స్ కు సేల్ చేశారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ లెక్కలు ఇలా ఉన్నాయి. %హాశ్రీంశీ =ఝుం% - సుధీర్ బాబు 'జటాధర'.. సరైన పార్టీ సాంగ్ వచ్చేసింది! తెలుసు కదా- రూ.16.83 కోట్లు డ్యూడ్- రూ.9.81 కోట్లు కె- ర్యాంప్- రూ.6.39 కోట్లు మిత్రమండలి- రూ.4 కోట్లు (సొంత రిలీజ్) నైజాం ఏరియా తెలుసు కదా- రూ.8.01 కోట్లు డ్యూడ్- రూ.4.5 కోట్లు కె- ర్యాంప్ - రూ.1.98 కోట్లు ఆంధ్ర ఏరియా తెలుసు కదా- రూ.6.3 కోట్లు డ్యూడ్- రూ.3.78 కోట్లు కె- ర్యాంప్- రూ.3.15 కోట్లు సీడెడ్ ఏరియా తెలుసు కదా- రూ.2.52 కోట్లు డ్యూడ్- రూ.1.53 కోట్లు కె- ర్యాంప్- రూ.1.26 కోట్లు




# ఎన్టీఆర్ లేటెస్ట్ లుక్

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. ఎన్ని సినిమాలు చేసినా.. ఎన్ని వర్కౌట్లు చేసినా.. ఎంత బరువు తగ్గినా ముఖంలో కళ అలాగే ఉంటుంది. ఇది ప్రతి ఒక్క సినీ ప్రియుడికి, అభిమానికి తెలిసిందే. అప్పట్లో కంత్రి సినిమాకు గాను ఎన్టీఆర్ బాగా బరువు తగ్గారు. కానీ ఫేస్ లో గ్రేస్ పోలేదు. యమ దొంగ తర్వాత స్టైలిష్ లుక్ లోకి చేంజ్ అయ్యారు. ఆ తర్వాత నుంచి మూవీ మూవీకి.. వెయిట్ ను పెంచుకుంటూ వెళ్లారు.. తగ్గించుకుంటూ వచ్చారు.. కానీ అభిమానులు మాత్రం అసంతృప్తికి గురికానివ్వకుండా మెయింటైన్ చేస్తూ వచ్చారు. బ్లాక్ బస్టర్ హిట్ ఆర్ ఆర్ ఆర్ సినిమా కోసం బరువు పెరిగారు. ఆ తర్వాత చేసిన దేవర మూవీ కోసం తగ్గారు. వార్-2 మూవీ కోసం ఇంకా బరువు తగ్గిపోయారు. మహాభారతం సీరియల్ నటుడు కన్నుమూత ఫేస్‌లో మాత్రం ఎన్టీఆర్ తన కళ పోనివ్వలేదు. కానీ ఇప్పుడు అలా లేదు. డ్రాగన్ కోసం ఎన్టీఆర్ బాగా బరువు తగ్గారు. కళ మాత్రం మిస్ అవ్వడం ఫ్యాన్స్ ను ఆందోళన చెందేలా చేస్తుంది. వార్-2 మూవీ టైమ్ లో కొద్దిగా పర్లేదనిపించినా.. ఇప్పుడు పూర్తిగా బక్కి చిక్కి కనిపిస్తున్నారు. రీసెంట్‌గా జరిగిన బావమరిది పెళ్లిలో తారక్ చాలా సన్నగా కనిపించారు. ఆ తర్వాత ఇటీవల ఓ ఫ్యాన్ తో ఫోటో దిగారు. బావమరిది నార్నే నితిన్ పెళ్లిలో మెరిసిన ఎన్టీఆర్‌కు.. ఇప్పుడు ఫ్యాన్‌తో కలిసి దిగిన పిక్‌లో ఉన్న తారక్‌కు చాలా డిఫరెన్స్ ఉందని చెప్పాలి. దీంతో ఆ విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అనేక మంది తారక్ అభిమానులు, సినీ ప్రియులు, నెటిజన్లు ఇప్పుడు రెస్పాండ్ అవుతున్నారు. ఫిలాసఫీ సన్నగా ఉన్నా కూడా పర్లేదని, కానీ ముఖంలో అసలు కళ లేదని కామెంట్లు పెడుతున్నారు. సినిమాలో రోల్ కోసమే అంత తగ్గారా అంటూ క్వశ్చన్ చేస్తున్నారు. అదే సమయంలో టైటిల్ లుక్.. ఇప్పటి లుక్ కు ఎలాంటి సంబంధం లేదని అంటున్నారు. ఇంకొందరు ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే సీన్స్ కోసం ఇలా సన్నగా అయ్యారేమోనని అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా ఇలా తారక్ ను చూడలేకపోతున్నామని పలువురు కామెంట్లు పెడుతున్నారు. మరికొందరు సినిమా కోసం అయితే పర్లేదు.. జూనియర్ ఎన్టీఆర్ డెడికేషన్ అండ్ హార్డ్ వర్క్ కు ఇదే నిదర్శనమని అంటున్నారు. కొత్త మూవీకి ఆల్ ది బెస్ట్ కూడా చెబుతున్నారు.





# రెడ్ డ్రెస్‌లో రియా

రెడ్ డ్రెస్‌లో అందాల రియా చక్రవర్తి ఈసారి రియా రెడ్ డ్రెస్‌లో అందంగా కనిపించింది. క్లీవేజ్ షో చేస్తూ, నడుము అందాలను చూపించడం ద్వారా రియా చూపు తిప్పనివ్వడం లేదు. రెడ్ డ్రెస్‌లో నెటిజన్స్ హృదయాల్లో మెరుపులు మెరిపిస్తున్న ఈ అమ్మడు సినిమాల్లో ఖచ్చితంగా గట్టి రీ ఎంట్రీ ఇవ్వడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇలాంటి అందమైన ఫోటోలను ఫిల్మ్ మేకర్స్ చూస్తే గతంతో సంబంధం లేకుండా ఖచ్చితంగా వరుస సినిమా ఆఫర్లు ఇవ్వడం ఖాయం అని కూడా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న రియా చక్రవర్తి పాపం కెరీర్ అర్థాంతరంగా నాశనం అయింది. ఆ సంఘటన జరిగి ఉండకుంటే ఖచ్చితంగా బాలీవుడ్‌లో ఇప్పటి వరకు టాప్ హీరోయిన్స్ జాబితాలో నిలిచేది అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి రియా చక్రవర్తి రెడ్ హాట్ డ్రెస్ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ అందాల ఫోటో షూట్‌ను నెటిజన్స్ తెగ షేర్ చేస్తున్నారు. ఫోటోలకు వేలల్లో లైక్స్ కొడుతున్నారు. సన్నగా నాజూకుగా ఉన్న రియా చక్రవర్తి ఇప్పటికీ యంగ్ హీరోలకు జోడీగా నటించేంత అందంగా, స్లిమ్‌గా, చిన్న ఏజ్ అమ్మాయిగా కనిపిస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇదే అందాల ఆరబోత కొనసాగితే ఖచ్చితంగా బాలీవుడ్‌లో ఈమె రీ ఎంట్రీ గట్టిగానే ఉండే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం వల్లే జాన్వీ కపూర్ హిట్స్ లేకుండా కెరీర్‌లో నెట్టుకు వస్తుందని, అలాగే రియా సైతం ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను మరిన్ని షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచి ఇప్పుడు కాకున్నా భవిష్యత్తులో అయినా మంచి సినిమా ఆఫర్లు దక్కించుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఎంటీవీ ఇండియా ఛానల్‌లో వీజేగా కెరీర్ ఎంటీవీ ఇండియాలో వీజేగా చేయడం ద్వారా రియా చక్రవర్తి కెరీర్‌ను ప్రారంభించింది. 2012లో తెలుగు సినిమా తూనీగా తూనీగా లో నటించింది. ఆ తర్వాత హిందీలో 2013 సంవత్సరంలో మేరే డాడ్ కి మారుతి సినిమాలో కనిపించింది. కర్ణాటకకు చెందిన బెంగాలీ కుటుంబంలో జన్మించిన రియా చక్రవర్తి పాఠశాల విద్యను అంబాలా కాంట్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో చేసింది. 2009లోనే ఎంటీవీ ఇండియా లో ఛాన్స్ దక్కించుకుంది. ఎంటీవీ రియాల్టీ షో లో రన్నరప్‌గా నిలవడంతో అదే ఛానల్ లో వీజేగా చేసే అవకాశం దక్కించుకుంది. సుశాంత్ సింగ్ రాజ్‌పూత్ తో ఈమె ప్రేమాయణం సాగించిందనే వార్తలు వచ్చాయి. ఆ వార్తలపై అధికారిక ప్రకటన రాకముందే సుశాంత్ సింగ్ మృతి చెందాడు. ఆ సమయంలో సుశాంత్‌కి రియా చక్రవర్తి డ్రగ్స్ సప్లై చేయడం వల్లే అతడు మృతి చెందాడు అంటూ ఆరోపణలు వినిపించాయి.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044